بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **8**
సంచిక : **12**
వార్షిక చందా 600/-రూ॥

**23 మార్చి 2023 క్రీ, శ. 30 షఅ్బాన్ 1444 హి,ఖ. 23 అమాన్ 1402 హి, శ.**

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

رَبَّنَا لَا تَجۡعَلۡنَا فِتۡنَۃً لِّلَّذِیۡنَ کَفَرُوۡا وَاغۡفِرۡ لَنَا رَبَّنَا ۚ اِنَّکَ اَنۡتَ الۡعَزِیۡزُ الۡحَکِیۡمُ ۝۶

**అనువాదం:** అల్లాహ్ జపము చేయబడినప్పుడు ఎవరి హృదయములు భయపడునో వారే విశ్వాసులు.

**(అన్‌ఫాల్: 03).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

> “పిల్లలపై ఎల్లప్పుడు నమ్మకమే కాక సంపూర్ణ విశ్వాసం వ్యక్తపరచి, వారి తల్లిదండ్రుల నమ్మకము, లజ్జత, మర్యాదను జోడించుట వారి అతి పెద్ద సూత్రము. కనుక పిల్లలను నమ్మండి, వారిపై సందేహించకండి.”

اَکۡرِمُوۡا اَوۡلَادَکُمۡ

అనగా తమ పిల్లలను గౌరవించండి. పిల్లల్లో స్వాభిమానము ఏర్పడుటకు మీరు తమ సంతానమును గౌరవించండని తెలిపి ఇందులో కూడ అదే తత్వము తెలుపబడెను. మనము మన పిల్లలను గౌరవిస్తు ప్రేమానురాగాలతో వారికి పుణ్య విషయముల వైపు ఆసక్తి కలిగించినచో వారు కూడ మనలను తమ శ్రేయోభిలాషులుగా భావింతురు, తల్లిదండ్రులకు విధేయులుగా మారుదురు.

విశ్వాసుల తల్లి హజ్రత్ నుస్రత్ జహాc బేగం రజియల్లాహు తఆలా అన్‌హా ఎంత గొప్ప రీతిలో తమ పిల్లలను సంస్కరించుకొనిరో తెలుపుతు హజ్రత్ నవాబ్ ముబారక బేగం రజియల్లాహు తఆలా అనహా ఇట్లనిరి.

“పిల్లలపై ఎల్లప్పుడు నమ్మకమే కాక సంపూర్ణ విశ్వాసం వ్యక్తపరచి, వారి తల్లిదండ్రుల నమ్మకము, లజ్జత, మర్యాదను జోడించుట వారి అతి పెద్ద సూత్రము. కనుక పిల్లలను నమ్మండి, వారిని సందేహించకండి. అబద్ధముతో ద్వేషము, స్వాభిమానము, పౌరుషం వారి ప్రాథమిక పాఠాలు వుండేవి. చెప్పిన మాటను వినేటట్లు పిల్లలకు అలవాటు చేయండని వారు మాకు ఎల్లప్పుడు చెప్పే వారు. అనంతరం బాల్య చిలిపితనం వచ్చినను ఎలాంటి భయము లేదు. ఎప్పుడు ఆపినా ఆగిపోవును, సంస్కరణ అగును. చెప్పిన మాటను వినే అలవాటు ఒక్కసారి పడినచో సంస్కరణకు సదా అవకాశ ముండునని చెప్పేవారు. ఇదే వారు మాకు నేర్పించి వుండిరి. తల్లిదండ్రులు లేకున్నను మేము వారి అభీష్టమునకు విరుద్ధంగా ఏదేని పని చేసే ఆలోచన, ఊహ కూడ మాకు వచ్చేది కాదు.”

నా పిల్లలు ఎన్నడు అబద్ధము చెప్పరని విశ్వాసుల తల్లి రజియల్లాహు తఆలా అన్‌హా చెప్పేవారు. ఇదే విషయము మమ్ములను అసత్యము నుండి రక్షించడమే కాక ద్వేషము కలిగేది.

జమాఅత్ మహిళలు, అమ్మాయిల శిక్షణ పట్ల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హుకు ఎంత వ్యాకులత వుండేదనగా ఈ అంశమును వివరిస్తు స్త్రీలనుద్ధేశించి వారు అనేక ఉప న్యాసములు ప్రసంగించిరి. అవి మనకు దిక్సూచిగా వున్నాయి. వాటిని పదే పదే చదవడం, వాటిని ఆచరించడం మన కర్తవ్యము. వారిట్లు తెలిపిరి.

“తల్లుల వల్లనే జాతికి స్వర్గము లభిస్తుంది. తల్లుల పాదాల క్రింద స్వర్గము గలదని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిరి. ఇదెంతటి చక్కటి వాక్యము. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తల్లులకు ఎంతటి ప్రాముఖ్యతనిచ్చారు. తల్లి విధేయత, వినయములో స్వర్గము గలదని సాధారణంగా ప్రజలు దీని భావము చెప్తుంటారు. ఇది కూడ నిజమే. కాని దీని అసలు భావమేమనగా మంచి తల్లులు వున్నప్పుడే, వారు పిల్లలకు చక్కటి శిక్షణ ఇచ్చినప్పుడే జాతికి స్వర్గము లభిస్తుంది. మంచి తల్లులు లేనప్పుడు సంతానము ఎప్పటికైనను మంచిగా వుండదు. ఏ జాతి సంతానము మంచిగ వుండదో ఆ జాతికి స్వర్గము ఎన్నటికి లభించదు.”

“కావున ఒక చింతనతో సదా సంతానమును సంస్కరించవలెను. అనివార్య పరిస్థితులు తప్ప స్త్రీలు తమ గృహములలోనే సమయము గడపవలెను. పిల్లల శిక్షణ వయసు మించనంత వరకు ఉద్యోగములు చేయవలసిన అవసరం లేదు. చేయదలచినచో తర్వాత చేయండి. కొందరు తల్లులు పిల్లల కొరకు త్యాగాలు చేస్తారు. వాస్తవానికి వారు వృత్తి కలగివుంటారు, వైద్యులు, ఉన్నత చదువులు చదివిన వారు సైతం పిల్లల కొరకు గృహములలోనే వుంటారు. తల్లుల తక్షణ అవసరము లేనప్పుడు పిల్లల శిక్షణ పూర్తి అయినప్పుడు వారు ఉద్యోగములు కూడ చేస్తారు.”

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 2004వ సం॥లో నైజేరియాలో నిర్వహించిన జల్స సాలానా సందర్భమున తమ ప్రసంగములో అహ్మదీ మహిళలను ద్దేశించి ఇట్లు ఉపదేశించిరి.

“ఇస్లామీయ సమాజములో స్త్రీలకు ఒక గొప్ప స్థాయి గలదని మహిళలు గుర్తుంచుకోండి. వారు తమ ఈ ఉన్నత స్థాయిని గుర్తించకపోయినచో వారి భావి తరాలు విశ్వాసముపై స్థిరంగా వుంటారనుటకు ఎలాంటి నమ్మకము లేదు. మహిళలు తమకు సమాజములో గల తమ స్థాయిని గుర్తించవలెను. లేనిచో వారు తమ భర్తల, భావి తరాల అవిధేయులుగా, తమ హక్కును చెల్లించని వారిగా భావించబడుదురు. అన్నిటిని మించి వారు సృష్టికర్తతో విశ్వాస ఘాతుకానికి పాల్పడినట్లు అగును. కావున ఇదెంతో ముఖ్యమైన విషయము. ప్రతి అహ్మదీ స్త్రీ తమ సంస్కరణ వైపు శ్రద్ధ వహిస్తుండవలెను. అల్లాహ్ తఆలా తనకు మార్గదర్శనం చేయాలని, తమ భావి తరాలను ఇస్లామీయ బోధనల ప్రకారము పెంచి పోషించుటకు అర్హురాలిగా చేయవలెనని ఎల్లప్పుడు దుఆ చేస్తుండవలెను.”

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒకసారి ఒక వ్యక్తి దారిలో వెళ్ళు చున్నాడు. అతనికి తీవ్రంగా దాహం వేసింది. అతడు ఒక బావిలోకి దిగి అందులో నుండి మంచినీటిని త్రాగినాడు. ఆ తరువాత అతడు పైకి వచ్చి చూడగా ఒక కుక్క దహంతో తల్లిడిల్లి పోతుంది. దహం వలన అది బురదను నాకుతున్నది. ఆ దృశ్యాన్ని చూసిన ఆ వ్యక్తి మనస్సులో తనకు ఇబ్బంది కల్గినట్లుగానే ఆ కుక్కకు కూడ ఇబ్బంది కల్గుతుంది అని భావించి అతడు తన తోలు సాక్సును నిటితో నింపుకొని, దానిని నోటితో పట్టుకొని ఎక్కుతూ పైకి వచ్చాడు. ఆపై ఆ కుక్కకు నీటిని త్రాగించాడు. అల్లాహ్ తాలా అతని పనిని గౌరవించాడు. అతని పాపములను క్షమించాడు. అందుకు అనుచరులు “ఓ రసూలుల్లాహ్! జంతువులకు మంచి నీటిని త్రాపించడం వలన కూడ పుణ్యం లభిస్తుందా?” అని అడిగారు. అప్పుడు హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చారు. ప్రతి ప్రాంతం వలన పుణ్య ఫలము లభిస్తుంది. అది అప్పుడే చేసినదై ఉండవలెను. (అనగా ప్రతి జంతువుతో మంచిగా వ్యవహరించడం వలన పుణ్యఫలం లభిస్తుంది.) (సహి బుఖారి, సంపుటి 4, కితాబుల్ ముసాఖాతు, ప్రచురణ 2008, ఖాదియాన్.)

ఈ సంచికలో ...........

1) 13 జనవరి 2023 నాటి జుమా ప్రసంగం ..........2 పేజిలో.

2) లజ్నా ఇమాయిల్లాహ్ (మహిళల) క్రొత్త శతాబ్ది ఆరంభము – మన బాధ్యతలు.....10 వ పేజిలో.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

నేను గత జుమాలో కొంత మంది అనుచరుల కొంత ప్రస్తావన మిగిలిపోయింది అని తెలిపాను. కావున ఆ ప్రస్తావనను ప్రస్తావించుతున్నాను. ఆ క్రమంలో నేడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజియల్లాహ్ తాలా అన్హు గారిని గూర్చి మీ ముందు ప్రస్తావించుతున్నాను.

ఇమాం షబిఇ ఇలా ఉల్లేఖించారు. ఇస్లాంలో మొట్ట మొదటిసారిగా పతాక సాంప్రదాయంను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి గారే ప్రారంభించారు. అదే విధముగా అందరి కంటే ముందుగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి గారు జయించిన యుద్ధ సంపద పంచబడింది.

ఇమాం షుబిఇ రహ్మ ఇలా ఉల్లేఖించారు. నా వద్దకు బనీ ఆమీర్ మరియు బనీ అసద్ తెగలకు చెందిన ఇద్దరు వ్యక్తులు పరస్పరం తమ తమ గొప్పలను చెప్పుకుంటూ, వాదించుకుంటూ వచ్చారు. బనీ ఆమిర్ తెగకు చెందిన వ్యక్తి బనీ అసద్‌కు చెందిన వ్యక్తిని చేతితో పట్టుకున్నాడు. అసద్‌కు చెందిన వ్యక్తి నా చేతిని వదులు అని అంటున్నాడు. ఆమిర్‌కు చెందిన వ్యక్తి దేవుని ప్రమాణం! నేను నిన్ను వదలను అని అన్నాడు. ఇమాం షుబిఇ ఇలా తెలిపారు. నేను అతనితో ఇలా అన్నాను. ఓ బనీ ఆమిర్ సోదరుడా! అతనిని వదిలి పెట్టుము. ఆపై అసద్ వ్యక్తితో ఇలా అన్నారు. నీలో 6 సుగుణాలు ఉన్నాయి అవి మొత్తం అరబ్‌లోనే ఎవరికి లేవు.

మస్నద్ఇమాం అహ్మద్ బిన్ హంబల్ కథనము ప్రకారం హజ్రత్ స్వాలిహ్ రజికు మరొక భాగ్యము కూడ లభించినది. స్నానం చేయించు అంశంను గూర్చిని ప్రస్తావనయే. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు స్నానం చేయిస్తున్న తరుణంలో నీళ్ళు పోస్తున్న అనుచరులలో హజ్రత్ స్వాలిహ్ షుక్రాన్ రజి మరియు హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజి గార్లు కూడ ఉన్నారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. వారిలో అనేకులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో ఇలా విన్నవించుకున్నారు. అతడు అనగా హజ్రత్ మాలిక్ బిన్ దుఖ్షామ్ దాంబికులకు స్థావరాన్ని ఇస్తున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. అతడు నమాజ్ చదవడం లేదా? మీరు అతడు దాంబికుడు అని అంటున్నారు. అతడు నమాజ్‌లు చదవడం లేదా? . అందుకు ప్రజలు చదువుచున్నాడు అని సమాధానం ఇచ్చారు. ఓ రసూలుల్లాహ్ అతడు నమాజ్‌లను చదువుచున్నాడు. కాని నమాజ్‌లను అర్థం లేకుండా చదువుతున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు సార్లు ఇలా అన్నారు. నమాజ్ చదువేవారిని హతమార్చడానికి నాకు అనుమతి లేదు.

వీరందరు వెళ్ళారు, పర్యవేక్షణలు జరిపారు. తిరిగి వచ్చి అన్ని ప్రాంతాలు సామరస్యముగా, ముసల్మానులు పూర్తి స్వతంత్రముగా జీవితాలను జీవిస్తున్నారు అని, వారి హక్కులను ఎవరు కూడ హరించి వేయడం లేదని, పాలకులు న్యాయబద్ధముగా, ధర్మబద్ధముగా పాలిస్తున్నారు అని నివేదికలను సమర్పించారు. కాని అమ్మార్ బిన్ యాసిర్ రజి ఆలస్యం చేశారు. వారికి చెందిన సమాచారం అందలేదు. ....... వారి నుండి సమాచారం రావడం ఎంత ఆలస్యమైనది అనగా మదీనా వారు అతనిని హత్యచేసి ఉండవచ్చునని భావించసాగారు.

ఇస్లాంను స్వీకరించిన రోజున అమ్మార్‌ను అల్లాహ్ తాలా కరుణించుగాకా!. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నలుగురి అనుచరులను గూర్చి ప్రస్తావించినచో వీరు నలుగవ అనుచరులు అయ్యేవారు, ఐదుగురు అనుచరులను గూర్చి ప్రస్తావించినచో వీరు ఐదవ అనుచరులు అయ్యేవారు. కావున అల్లాహ్ అమ్మార్‌ను కరుణించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 13 జనవరి 2023, (13 సులహ్ 1402 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَ اِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

నేను గత జుమాలో కొంత మంది అనుచరుల కొంత ప్రస్తావన మిగిలిపోయింది అని తెలిపాను. కావున ఆ ప్రస్తావనను ప్రస్తావించుతున్నాను. ఆ క్రమంలో నేడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజియల్లాహ్ తాలా అన్హు గారిని గూర్చి మీ ముందు ప్రస్తావించుతున్నాను. వీరు బనూ అసద్ తెగకు చెందినవారు. ఈ తెగవారు బనూ అబ్దుశ్శంష్ తెగవారి మిత్రపక్షకులు అని కొందరు తెలుపగా, మరికొందరు మాత్రం హరబ్ బిన్ ఉమయ్య తెగవారి మిత్రపక్షకులని పేర్కొన్నారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 195, అబ్దుల్లాహ్ బిన్ హజష్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి గారి ఎత్తు, పొడుగును గూర్చి ఈ విధముగా గలదు. వారు పొట్టిగా ఉండేవారు కాదు, పొడుగ్గా ఉండేవారు కాదు. వారి తల వెంట్రుకలు చాలా ఒత్తుగా ఉండేవి. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, భాగం 3, పుట 67, అబ్దుల్లాహ్ బిన్ హజష్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ఒక యుద్ధ సమయంలో వీరిని అమీర్‌గా నియమిస్తూ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం "వారు కష్టపడే తత్వంను, నిలకడ స్వభావంను, నిర్భయత్వాన్ని ప్రదర్శించువారు" అని తెలిపారు. హజ్రత్ సఅద్ బిన్ అబూ వఖాస్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నేను మీపై ఒకరిని అమీర్ నియమించుతున్నాను. నిజానికి అతడు మీ కంటే గొప్పవాడు కాకపోయినా కూడ ఆకలి దప్పికలను మీ కంటే ఎక్కువగా తట్టుకోగలడు. మరల ఇలా తెలిపారు. మేము హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి గారి నాయకత్వంలో మక్కా మరియు తాయిఫ్‌ల మధ్య ఉన్న నఖ్లా ప్రాంతం వైపు బయలు దేరినాము. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 1, పుట 481-482, ముసన్నిద్ సఅద్ బిన్ అబూ వఖాస్, హదీస్ 1539 ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998) (అల్ సీరతున్నబవియ్యతు లి ఇబ్నే కసీర్ భాగం 2, పుట 365-366, జిక్రు అవ్వలిల్ మఘాజీ వ హియ ఘజ్వతుల్ అబ్వాయి, ప్రచురణ దారుల్ మాఅరుఫతు బెహ్‌రూత్ 1976).

ఈ యుద్ధంలో విజయం లభించిన తరువాత చేతికందిన యుద్ధ సంపదను గూర్చి ఇలా లిఖించబడింది. ఈ యుద్ధంలో లభించిన యుద్ధ సంపదను గూర్చి కొందరు ఇదే ముసల్మానులకు చేజిక్కిన మొదటి యుద్ధ సంపద అని పేర్కొన్నారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి గారు ఈ యుద్ధ సంపదను 5 భాగాలలో పంపకాలు చేసి, నాలుగు భాగాలను సైనికులలో పంచిపెట్టి ఒక భాగాన్ని మాత్రం బైతుల్ కోసం ప్రక్కకు పెట్టారు. ఇస్లాంలో నిర్ణయించబడిన మొదటి 5వ భాగం ఆ రోజు నుండే ప్రారంభమైనది.

(ఉసదుల్ ఘాబా, ఫి మాఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 195, అబ్దుల్లాహ్ బిన్ హజష్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ఇమాం షబిఇ ఇలా ఉల్లేఖించారు. ఇస్లాంలో మొట్ట మొదటిసారిగా పతాక సాంప్రదాయంను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి గారే ప్రారంభించారు. అదే విధముగా అందరి కంటే ముందుగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి గారు జయించిన యుద్ధ సంపద పంచబడింది. (హులయతుల్ అల్లియా వ తభ్ఖాతుల్ అస్ఫియా, సంపుటి 1, పుట 108, అబ్దుల్లాహ్ బిన్ హజష్, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 1996)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరతు ఖాతమున్నబియ్యీన్ (స)లో వారిని గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు. మక్కాకు చెందిన కుర్జ్ బిన్ జాబిర్ అనే నాయకుడు ఎంతో తెలివిగా వ్యవహరిస్తూ ఖురైష్‌లకు చెందిన ఒక సైనిక బృందంతో మదీనాకు మూడు మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ఒక కంచెపై అకస్మత్తుగా దాడి చేసి ముసల్మానులకు చెందిన ఒంటెలు మొ॥ వాటిని కొట్టుకొనిపోయాడు. (ఇది వేరొక యుద్ధం) వాళ్ళ అకస్మిక దాడి వలన ముసల్మానులు స్వాభావికముగా భయభ్రాంతులకు గురైనారు. ఎందుకనగా మేము మదీనాపై దాడి చేసి ముసల్మానులను నాశనం చేస్తాము అని ఖురైష్‌లు మొదటి నుండే హెచ్చరిస్తూ వచ్చారు. కావున ముసల్మానులు చాలా ఆందోళనకు గురైనారు. ఈ భయాందోళనల స్థితిగతులను చూసియే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఖురైష్‌ల కదలికలను, వ్యవహారాలను చాలా దగ్గరి నుండి చూడాలని, వారికి చెందిన ప్రతి ముఖ్య విషయంను గూర్చి సమయానికి అనుగుణముగా తెలుసుకోవాలని, తద్వారా మదీనాను అన్ని రకాల అకస్మిక దాడుల నుండి కాపాడవచ్చునని భావించారు. (ఈ యుద్ధంను గూర్చి గతంలోనే ప్రస్తావించడం జరిగింది. వారు రజి ఈ యుద్ధంను గూర్చి తెల్పుచున్నారు.) మరల ఇలా తెలిపారు. కావున ఈ లక్ష్యం కొరకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 8 మంది అనుచరులతో కూడిన ఒక బృందంను సిద్ధం చేసినారు. ఆ బృందం కొరకు ఖురైష్‌కు చెందిన వివిధ తెగల వారిని ఎన్నుకున్నారు. తద్వారా ఖురైష్‌ల రహస్య కార్యకలాపాలను, సంకల్పాలను గూర్చి సులువుగా తెలుసుకోవచ్చునని భావించారు. ఆ బృందానికి నాయకుడిగా హుజూర్ (స) తమ మేనత్త కుమారుడు అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజిను నియమించారు. అంతేగాకా ఈ బృందం ఎక్కడకు వెళ్ళుతుంది?, ఏమి చేయడానికి వెళ్ళుతుంది? అనే విషయాలు సాధారణ ముసల్మానులకు తెలియకుండా ఉండడం కోసం ఆ బృంద నాయకునికి కూడ ఆ విషయాన్ని గూర్చి అనగా మీరు ఎక్కడికి వెళుతున్నారు? ఏ పని కోసం వెళ్ళుతున్నారు? తెలుపలేదు. వారిని పంపుతూ ఒక మూసివేసిన లేఖను వారికి అందించారు. ఆపై ఇలా అన్నారు. ఈ లేఖలో మీ కోసం కొన్ని మార్గదర్శకాలున్నాయి. ఈ విషయాన్ని గూర్చి గతంలో కొద్దిగా ప్రస్తావించడం జరిగింది. కాని హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారిని ఆధారం చేసుకోని ప్రస్తావించబడలేదు. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా అన్నారు. మీరు మదీనా నుండి రెండు రోజుల దూరం ప్రయాణం చేసిన తరువాత ఈ ఉత్తరాన్ని తెరిచి చూడండి. ఆ తరువాత అందులో పేర్కొనబడిన మార్గదర్శకాల ప్రకారం నడుచుకోండి. కావున అబ్దుల్లాహ్ మరియు వారి మిత్రులు తమ ప్రియతమ నాయకుని ఆదేశాన్ని శిరస్సా వహిస్తూ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆ తరువాత రెండు రోజుల ప్రయాణం పూర్తి అయినా తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం ఆ ఉత్తరాన్ని తెరిచి చూశారు. అందులో ఈ పదాలు గలవు. మీరు మక్కా మరియు తాయిఫ్ మధ్యలో ఉన్నటు వంట నఖ్లా ప్రాంతం వైపు వెళ్ళండి. అక్కడికి చేరుకొని ఖురైష్‌ల పరిస్థితులను గూర్చి తెలుసుకొని మాకు సమాచారాన్ని అందించండి. మక్కాకు అంతగా సమీపానికి చేరుకొని సమాచారాన్ని సేకరించడం చాలా ప్రమాదంతో కూడుకున్న పని.

హుజూర్ (స) ఆ లేఖలోని క్రింది భాగంలో మరొక సూచన కూడ వ్రాసారు. ఈ లక్ష్యంను గూర్చి తెలిసిన తరువాత ఒకవేళ మీలో ఎవరైనా ఈ బృందం నుండి బయటికి రావాలనుకున్నచో, ఈ బృందంలో ఉండడం కష్టముగా భావించినచో అతనికి తిరిగి రావడానికి పూర్తి అనుమతిని ఇవ్వుము.

అబ్దుల్లాహ్ హుజూర్ (స) ఆదేశాలను తమ మిత్రులకు వినిపించారు. అందుకు అందరు ముక్త కంఠంతో మేమందరం సంతోషంగా ఈ సేవచేయుదుము అని అంగీకరించారు. ఆ తరువాత ఈ బృందం నఖ్లా వైపు ముందుకు కదిలింది. మార్గ మధ్యలో వీరు బుహ్‌రా అనే ప్రాంతానికి చేరుకునేలోగా సఅద్ బిన్ అబీ వఖాస్ మరియు ఉత్బా బిన్ ఘజ్వాన్‌ల ఒంటెలు తప్పిపోయాయి. వారు వాటిని వెదికి పట్టుకునే క్రమంలో తమ మిత్రుల నుండి తప్పిపోయారు. వారు ఎంత వెదికినా వారికి వారి మిత్రులు కనిపించలేదు. ఆ కారణంగా ఇప్పుడు ఆ బృందంలో కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారు. (సఅద్ బిన్ అబీ వఖాస్ ప్రస్తావనలో ఇందులోని కొంత భాగాన్ని గతంలోనే ప్రస్తావించడం జరిగింది.)

మరల ఇలా పేర్కొన్నారు. మాస్టర్ మార్గోలేస్ ఈ సందర్భమును ఉద్దేశించి ఈ విధముగా పేర్కొన్నాడు. సఅద్ బిన్ అబీ వఖాస్ మరియు ఉత్బా ఇరువురు ఉద్దేశపూర్వకముగానే తమ ఒంటెలను వదిలి వేశారు. ఆపై ఆ కారణంగా వెనుకాలే ఉండిపోయారు. కాని వారు (మిర్జా బషీర్ అహ్మద్ గారు) ఇలా వ్రాసారు. ఇస్లాం కోసం తమను తాము సమర్పించుకున్న ఈ ఇరువురి జీవితంలోని ప్రతీ భాగం వారి వీరత్వం మరియు అంకిత భావానికే నిదర్శనం. వారిలో ఒకరు బయిరే మవూన యుద్ధంలో అమరులు కాగా, మరొకరు ఎన్నో భయంకర యుద్ధాలలో పాల్గొని తమ ప్రత్యేకతను ప్రదర్శించారు. చివరికి ఇరాక్‌ను జయించారు. అలాంటి వారిని గూర్చి ఇలాంటి ఆరోపణలు చేయడం, కట్టు కథలు అల్లడం వంటివి కేవలం మిష్టర్ మార్గోలెస్‌కే సొంతం. మరల ఇలా లిఖించారు. అన్నింటికంటే ఆశ్చర్యకరమైన విషయమేమనగా మార్గోలెస్ గారు తమ పుస్తకంలో నేను అన్ని రకాల రాగద్వేషాలకు అతీతంగా ఈ పుస్తకాన్ని రచిస్తున్నాను అని వాగ్దానం కూడ చేశాడు. మొత్తానికి ఈ ఆరోపణతో కూడిన వాక్యము ప్రత్యర్థిది. మరల వారు రజి ఇలా వ్రాసారు. మొత్తానికి ముసల్మానులకు చెందిన ఈ చిన్న బృందం నఖ్లా ప్రాంతానికి చేరుకున్నది. ఆపై తమ కార్యకలాపాలలో నిమగ్నమైనది. వారిలో కొందరు తాము ఎవరు? అనే విషయం ఎవరికి తెలియకూడదు అని తల వెంట్రుకలను తీయించుకొని గుండు కొట్టించుకున్నారు. తద్వారా బాటసారులు వారిని చూసి ఉమ్రాకు వెళ్ళి వచ్చువారు అని భావించెదరు అని, ఏ విధముగాను అనుమానించరు అని తలచినారు. కాని వారు అక్కడికి చేరుకొని చాలా రోజులు కాకముందే అనుకోకుండా అక్కడికి ఖురైష్‌లకు చెందిన ఒక బృందం చేరుకున్నది. ఆ బృందం తాయిఫ్ నుండి మక్కాకు వెళ్ళుతున్నది. ఇరు బృందాలు ఒకటికి మరొకటిగా ఎదరుపడ్డాయి. ఈ క్రమంలో ఇప్పుడు ఏమి చేయాలి? అని ముసల్మానులు పరస్పరం సలహాలు సంప్రదింపులు జరిపారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని గోప్యముగా సమాచారంను తెలుసుకొని రమ్మని పంపినారు. కాని మరోవైపు ఖురైష్‌లతో యుద్ధం ప్రారంభమైనది. ఇప్పుడు ఇరు పక్షాల వారు ఎదురెదురుగా నిలుచున్నారు. అంతేగాకుండా ఇప్పుడు ఖురైషుల బృందం ముసల్మానులను చూసినందున ఇక సమాచారంను గోప్యముగా సేకరించడం అనేది ఉండదు అని స్వాభావికముగా గ్రహించుకున్నారు. ఇక్కడ తలెత్తిన మరొక విషయం ఏమిటనగాకొంత మంది ముసల్మానులు ఆ రోజు బహుశా రజబ్ మాసపు చివరి రోజుగా భావించారు. అనగా నిషేదిత మాసాలలో చివరి మాసం. అరబ్ సాంప్రదాయం ప్రకారం ఈ మాసాలలొ యుద్ధాలు చేయకూడదు. మరి కొందరు ముసల్మానుల దృష్టిలో రజబ్ మాసం గడిచిపోయి షఅ్‌బాన్ మాసం ప్రారంభమైనట్లుగా గలదు. మరి కొన్ని కథనాల ప్రకారం ఈ బృందాన్ని జమాది ఉల్ ఆఖిర్‌లో పంపించినట్లు గలదు. కావున వారు ఆ రోజు జమాదిఉల్ మాసానికి చెందినదా? లేకా రజబ్‌కు చెందినదా? అని ఆలోచనలో పడ్డారు. కాని మరోవైపు నఖ్లా అనే ప్రాంతం మక్కా యొక్క నిషేదిత ప్రాంతానికి పూర్తి సరిహద్దులో ఉన్నది. కావున ఈ రోజే ఏదోఒకటి చేయనిచో తదుపరి రోజు వరకు ఖురైషులు నిషేదిత ప్రాంతంలోకి చేరుకుంటారు. కావున ఆ ప్రాంతంలో ఏమి చేయకూడదు. మొత్తానికి వీటనన్నింటిని గూర్చి ఆలోచించిన ముసల్మానులు చివరికి ఆ బృందంపై దాడి చేసి వారిని బంధించడమో లేదా వారిని హత్య చేయడమే ఉత్తమము అని నిర్ణయించుకున్నారు. కావున వారు అల్లాహ్ తాలా పేరును ఉచ్చరిస్తూ దాడి చేశారు. ఈ క్రమంలో అవిశ్వాసులకు చెందిన ఒక వ్యక్తి అమర్ బిన్ హజ్రమీ ఆ దాడిలో చనిపోయాడు. మరో ఇద్దరు పట్టుబడ్డారు. కాని దురదృష్టవ శాత్తు నాలుగవ వ్యక్తి తప్పించుకొని పారిపోయాడు. ముసల్మానులు అతడిని పట్టుకోలేక పోయారు. అలా వారి ప్రయత్నం విజయవంతం అవుతూ, అవుతూ మిగిలిపోయింది. ఆ తరువాత ముసల్మానులు ఆ బృందానికి చెందిన సామాగ్రిని ఆధీనపర్చుకున్నారు. ఖురైష్‌ల ఒక వ్యక్తి తప్పించుకొని పారిపోయాడు కావున ఈ దాడిని గూర్చిన సమాచారం తప్పకుండా మక్కావారికి తెలుస్తుంది. అందుకే అబ్దుల్లాహ్ బిన్ హజష్ తన మిత్రులతో కలసి త్వర త్వరగా మదీనా వైపు తిరిగి ప్రయాణమయ్యారు.

మరల ఇలా వ్రాసారు. మిష్టర్ మార్గోలేస్ ఈ సందర్భమును గూర్చి ఈ విధముగా వ్రాసాడు. నిజానికి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ బృందాన్ని ఉద్దేశపూర్వకముగానే మక్కా నగరం వైపు పంపించారు. ఎందుకనగా ఈ మాసంలో ఖురైష్‌లు స్వాభావికముగా నిర్లక్ష్యముగానే ఉంటారు. కావున ముసల్మానులకు వారి బృందాలను దోచుకోవడానికి అనువైన సమయం లభిస్తుంది.

కాని ఇక్కడ ప్రతి తెలివిగలవారు అర్థము చేసుకొను విషయమేమనగా, ఇంత చిన్న సైనిక బృందాన్ని అంత దూరానికి కేవలం దోచుకోవడం కోసం ఎవరు పంపించ లేరు. ప్రత్యేకించి శత్రువుల ప్రధాన కేంద్రం కూడ దగ్గరగా ఉన్నచోటుకు. అంతేగాకా చారిత్రక ఆధారాలతో కూడ తెలుయునదేమనగా, ఈ బృందం కేవలం సమాచారాన్ని సేకరించడానికి మాత్రమే పంపించడం జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తమ అనుచరులు ఒక బృందంపై దాడి చేశారని తెలిసినప్పుడు హుజూర్ (స) చాలా కోపానికి గురైనారు. కథనములో ఈ విధముగా గలదు. ఈ బృందం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని, హుజూర్ (స) జరిగిన దంతయు వివరించినప్పుడు హుజూర్ (స) చాలా కోపగించుకున్నారు. ఈ క్రమంలోనే ఇలా తెలిపారు. నేను మీకు నిషేదిత ప్రాంతంలో యుద్ధం చేయుటకు అనుమతించ లేదు కదా! అని మందలించారు. అంతేగాకా హుజూర్ (స) యుద్ధ సంపదను స్వీకరించుటకు కూడ నిరాకరించారు.

అందుకు హజ్రత్ అబ్దుల్లాహ్ రజి మరియు వారి మిత్రులు చాలా ఆందోళనకు గురైనారు. సిగ్గుతో తల దాచుకున్నారు. అంతేగాకా ఇక వారు అల్లాహ్ మరియు అతని ప్రవక్త(స) గారి కోపం వలన నాశనం అయిపోతామని భావించుకున్నారు. అనుచరులు కూడ వారిని చాలా సూటిపోటి మాటలు అన్నారు. మీకు చెప్పని పనిని కూడ మీరు చేశారు కదా!, మీరు పవిత్రమైన ప్రాంతంలో యుద్ధం చేశారు, నిజానికి ఆ ప్రాంతంలో ఎవరికి కూడ యుద్ధం చేయడానికి అనుమతి లేదు అని అన్నారు. మరోవైపు ఖురైషులు కూడ ముసల్మానులు పవిత్ర నగరపు పవిత్రతకు భంగం కల్గించారని భాదుకోవడం ప్రారంభించారు. ఎందుకనగా చనిపోయిన వ్యక్తి అనగా అమర్ బిన్ హజ్రమీ ఖురైష్‌ల నాయకులలో ఒకరు. పైగా మక్కా నాయకుడైనా ఉత్బా బిన్ రబీఅకు మిత్రుడు. ఈ కారణం వలన కూడ ఖురైష్‌ల మనస్సులలో నిప్పు చాలా తీవ్రముగా రాజుకున్నది. కావున వారు నిప్పు కంటే వేగంగా ఆక్రోశం మరియు ఉద్వేగంతో మదీనాపై దాడులు చేయడానికి అన్ని రకాలుగా సిద్ధమైనారు. ఈ క్రమంలోనే జరిగిన బదర్ యుద్ధంలో ఖురైష్‌లు అధికముగా పాల్గొనవానికి కూడ ఈ శత్రుత్వమే ప్రధాన కారణం. మొత్తానికి ఈ సంఘటన వలన ఇరుపక్షాలలో అనగా ఖురైష్‌లలో మరియు ముసల్మానులలో చాలా మాటలు పుట్టుకొచ్చాయి. చివరికి ఈ క్రింది ఖుర్‌ఆన్ సూక్తి అవతరించి ముసల్మానుల సంతృప్తికి కారణమైనది. ఆ సూక్తి ఈ విధముగా గలదు. యస్‌అలూనక అనిష్షహరిల్ హరామి ఖితాలిన్, ఖుల్ ఖితాలున్ ఫీహి కబీరున్ వ సద్దు అన్ సబీలిల్లాహి వ కుఫురున్ బిహి వల్ మస్‌జిదిల్ హరామి వ ఇఖ్‌రాజు అహ్‌లిహి మిన్‌హు అక్‌బరు ఇందల్లాహి వల్ ఫిత్‌నతు అక్‌బరు మినల్ ఖత్‌లి వలా యజాలూన యుఖాతిలూనకుం హత్తా యరుద్దూకుం అన్ దీనికుం ఇనిస్తతాఊ (బఖ్రాహ్:218)

అనగా నిషేదిత మాసంలో యుద్ధం చేయడంను గూర్చి ప్రజలు నిన్ను ప్రశ్నించెదరు. నీవు వారికి ఈ విధముగా సమాధానంను ఇవ్వుము. నిస్సందేహముగా నిషేదిత మాసంలో యుద్ధం చేయడం ఏ మాత్రం సరికాదు. కాని నిషేదిత మాసంలో దేవుని ధర్మమును నుండి ప్రజలను బలవంతముగా అడ్డుకోవడం, నిషేదిత మాసం మరియు పవిత్రమైన మస్జిద్ రెండింటిని అగౌరవపర్చడమే అవుతుంది. అనగా వాటి పవిత్రతకు భంగం కల్గించడం, ఆ పవిత్రమైన ప్రాంతం నుండి ప్రజలను బలవంతముగా బయటికి వెళ్ళగొట్టడం వంటివి. ఓ విగ్రహారాదకులారా! మీరు చేస్తున్న ఈ దుష్కార్యములన్నియు అల్లాహ్ దృష్టిలో పవిత్ర మాసం మరియు పవిత్ర ప్రాంతంలను అగౌరవపర్చడం కంటే ఎక్కువ పాపకార్యములు. అదే విధముగా పవిత్రమైన నగరంలో అల్లరులు, అలజడులను సృష్టించడం వంటివి ఆయా అల్లరులను, అడ్డుకోవడం కోసం చేయునట్టి యుద్ధం కంటే ఎక్కువ పాపమైన పని. కావున ఓ ముసల్మానులారా! అవిశ్వాసులు మీపై ఉన్న శత్రుత్వం వలన ఎంతగా అంధులు అవుతున్నారనగా, ఏ సమయంలోనైన, ఎక్కడైన మీతో యుద్ధం చేయడానికి ఏ మాత్రం వెనుకాడరు. వారు మిమ్ములను మీ ధర్మము నుండి వేరుచేయునంత వరకు మీతో పోరాడుతూనే ఉంటారు. ఒకవేళ వారికి శక్తి ఉన్నచో.

కావున చరిత్ర ద్వారా మనకు తెలియునదేమనగా, ఖురైష్‌ల నాయకులు పవిత్రమైన నగరంలో ఇస్లాంకు వ్యతిరేకముగా రక్తపాతాన్ని సృష్టించుటకు అన్నిరకాల కార్యకలాపాలను వారు కొనసాగించేవారు. అంతేగాకా పవిత్ర నగరపు సమావేశాలు మరియు ప్రయాణంల నుండి కూడ ప్రయోజనాలను పొందుతు పవిత్ర మాసాలలో కూడ వారు తమ అలజడుల కార్యకలపాలను వేగవంతం చేసేవారు. అంతేగాకా వారు నిస్సిగ్గుగా తమ మనస్సులకు సంతృప్తిని కల్గింపజేసుకొనుటకు వారు పవిత్ర మాసాలను వెనుకకు , ముందుకు జరిపేఆరు. దానిని వారు నసీ అనే పేరుతో పిలుచుకునేవారు. ఆ తరువాత కాలంలో వారు ఇంకొంచం హద్దులు మీరారు. అనగా హుదేబియా ఒప్పందం చేసుకున్న తరువాత కూడమక్కాకు చెందిన అవిశ్వాసులు మరియు వారి మిత్ర పక్షకులు పవిత్ర ప్రాంతంలో ముసల్మానులకు వ్యతిరేకముగా వారి మిత్ర పక్షకులపై యుద్ధం చేశారు. ఆ తరువాత ముసల్మానులు ఆ తెగవారికి సహాయం అందించుటకు బయలుదేరి వారికి వ్యతిరేకముగా అట్టి పవిత్ర ప్రాంతంలోనే యుద్ధం చేశారు. ఈ సమాధానం కార్యక్రమం వలన ముసల్మానులు కూడ సంతృప్తి చెందారు. పైగా ఖురైషులు కూడ చల్లబడిపోయారు. ఆ తరువాత వారి మనుషులు తమ ఇరువురు ఖైదీలను విడిపించుకోవడం కోసం మదీనాకు చేరుకున్నారు. కాని అప్పటి వరకు ఇంకా సఅద్ బిన్ అబీ వఖాస్ మరియు ఉత్బాలు తిరిగి రాలేదు కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని గూర్చి చాలా చింతించసాగారు. ఒకవేళ వారు ఖురైషుల చేతికి చిక్కినచో ఖురైషులు వారిని ప్రాణాలతో వదలరు అని బాధపడ్డారు. అందుకే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారు తిరిగి వచ్చేంత వరకు ఖైదీలను వదిలి పెట్టమని తేల్చి చెప్పారు. అనగా మా మనుషులు సురక్షితముగా మదీనాకు చేరుకున్న తరువాతయే నేను మీ వారిని వదిలి వేస్తాను అని అన్నారు. ఈ క్రమంలోనే వారు ఇరువురు సురక్షితముగా చేరుకున్నారు. అప్పుడు హుజూర్ (స) వారి నుండి నష్టపరిహారాన్ని తీసుకోని వారిని వదిలి వేశారు. వారిలో ఒక వ్యక్తి మదీనాలో ఉన్నంత కాలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాలను, ఇస్లామీయ బోధనల సత్యతకు నిదర్శనముగా మారినందున వారిని విడిచి పెట్టిన కూడ తిరిగి వెళ్ళుటకు సిద్ధపడలేదు. ఆతరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి చేతిపై బైఅత్ చేసి హుజూర్ (స) గారి అనుచరులలో చేరినారు. ఆ తరువాత జరిగిన బయిరే మౌవూన యుద్ధంలో అమరులైనారు. వీరి పేరు హకం బిన్ కైసాంత. (సీరతు ఖాతమున్నబిఇయ్యిన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 330-334)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి గారి ఖడ్గము ఉహద్ యుద్ధ సమయంలో విరిగిపోయింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారికి ఉర్జూన్‌ను అనగా ఖర్జూరపు కొమ్మతో తయారు చేసిన ఆయుధాన్ని ఇచ్చారు. మొత్తానికి అది వారి చేతిలో ఖడ్గముల మారిపోయింది. ఆ రోజు నుండే వారికి ఉర్జూన్ అనబడే బిరుధును పొందారు. (ఉసదుల్ ఘాబా, ఫి మాఆరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 196, అబ్దుల్లాహ్ బిన్ హజష్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

అబూ నయీం ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ తన అల్లాహ్‌పై ప్రమాణం చేసినవారిలో, దైవ ప్రేమను మనస్సులో రంగరించుకున్న వారిలో, అందరి కంటే ముందుగా ఇస్లామీయా పతాకంను చేతపట్టుకున్న వారిలో మొదటి వారు. (హుల్యతుల్ అల్లియా వ తబ్ఖాతుల్ అస్ఫియా, సంపుటి 1, పుట 108, అబ్దుల్లాహ్ బిన్ హజష్, దారుల్ ఫికర్ బెహ్‌రూత్1996)

ఇమాం షబిఇ రహ్‌మ ఇలా ఉల్లేఖించారు. నా వద్దకు బనీ ఆమీర్ మరియు బనీ అసద్ తెగలకు చెందిన ఇద్దరు వ్యక్తులు పరస్పరం తమ తమ గొప్పలను చెప్పుకుంటూ, వాదించుకుంటూ వచ్చారు. బనీ ఆమిర్ తెగకు చెందిన వ్యక్తి బనీ అసద్‌కు చెందిన వ్యక్తిని చేతితో పట్టుకున్నాడు. అసద్‌కు చెందిన వ్యక్తి నా చేతిని వదులు అని అంటున్నాడు. ఆమిర్‌కు చెందిన వ్యక్తి దేవుని ప్రమాణం! నేను నిన్ను వదలను అని అన్నాడు. ఇమాం షబిఇ ఇలా తెలిపారు. నేను అతనితో ఇలా అన్నాను. ఓ బనీ ఆమిర్ సోదరుడా! అతనిని వదిలి పెట్టుము. ఆపై అసద్ వ్యక్తితో ఇలా అన్నారు. నీలో 6 సుగుణాలు ఉన్నాయి అవి మొత్తం అరబ్‌లోనే ఎవరికి లేవు.

ఆ 6 సుగుణాలు ఇవి. (1) మీ తెగకు చెందిన ఒక మహిళతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం చేసుకోవాలని అనుకున్నప్పుడు అల్లాహ్ తాలా ఆ వివాహాన్ని జరిపించాడు. ఆ ఇరువురి మధ్యలో రాయబారిగా జిబ్రాయీల్ వ్యవహరించారు. ఆ మహిళ పేరు హజ్రత్ జైనబ్ బిన్తె హజష్ రజి గారు. ఈ ప్రత్యేకత మీ తెగవారికి ఎంతో గౌరవకారణం. (2) మీలో ఒక వ్యక్తికి స్వర్గపు శుభవార్త లభించింది. అయినా కూడ ఆ వ్యక్తి ఈ భూమండలంలో ఎంతో విధేయతతో నడుచుకునేవారు. ఆ వ్యక్తి పేరు హజ్రత్ అక్కాషా బిన్ ముహసన్ రజి గారు. ఇది కూడ మీ జాతి వారికి ఎంతో గొప్ప గౌరవకారణం.

(3) ఇస్లాంలో అందరి కంటే ముందుగా పతాకమును మీ తెగకు చెందిన వ్యక్తికే ఇవ్వడం జరిగింది. అనగా ఆ వ్యక్తి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి కు ఇవ్వడం జరిగింది. ఇది కూడ మీ జాతి వారికి ఎంతో గొప్ప గౌరవకారణం. (4)అందరి కంటే ముందుగా ఇస్లాంలో యుద్ధ సంపదను పంచిపెట్టిన ఘనత

కూడ మీ తెగవారికే దక్కింది. అనగా వారు అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి గారి యుద్ధ సంపద.

(5) బైఅత్ రిజ్వాన్‌లో అందరి కంటే ముందుగా బైఅత్ చేసిన వ్యక్తి కూడ మీ తెగకు చెందినవారే. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! మీ చేతిని చాపండి. నేను మీ బైఅత్ చేస్తాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ అంశంపై బైఅత్ చేస్తావు? అని అడిగారు. అప్పుడు వారు రజి మీ మనస్సులో ఉన్న విషయాలపై అని సమాధానం ఇచ్చారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నా మనస్సులో ఏ మున్నది? అని అడిగారు. అప్పుడు వారు రజి విజయమో, వీరమరణమో అనే అంశంపై అని సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బైఅత్ హజ్రత్ అబూ సిన్నాన్ రజి చేశారు. ఆ తరువాత ప్రజలు ముందుకు వచ్చి, హజ్రత్ అబూ సిన్నాన్ రజి చేసిన బైఅత్‌నే మేము కూడ చేస్తాము అని విన్నవించుకున్నారు. కావున ఇది కూడ మీ జాతి కొరకు ఎంతో గర్వకారణం. (6) బదర్ యుద్ధ రోజున మీ జాతికి చెందిన 7గురు ముహాజిర్లు పాల్గొన్నారు. ఈ విషయం కూడ మీ జాతి కొరకు గర్వకారణం. (హుల్యతుల్ అవ్‌లియా వ త్బ్ఖాతుల్ అస్ఫియా, సంపుటి 4, పుట 315-316, ఆమిర్ బిన్ షరాహీల్ అష్షబిఇ, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 1996)

మరొక కథనములో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజిను గూర్చి ఈ విధముగా గలదు. వారు రజి ఉహద్ రోజున అమరుడైన సమయానికి హజ్రత్ జైనబ్ బిన్త్ ఖుజైమా రజి వారి నిఖాలో ఉన్నది. వారు అమరులైన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు హజ్రత్ జైనబ్ బిన్త్ ఖుజైమా రజిను వివాహం చేసుకున్నారు. వారు రజి 8 నెలల వరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శ్రీమతిగా ఉన్నారు. ఆ తరువాత రబీఉల్ ఆఖిర్ చివరిలోనే వారు రజి మృతి చెందారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారి రజి గారి జనాజను చదివించారు. జన్నతుల్ బఖీలో సమాధి చేశారు. (ఇమ్తిఆల్ అస్మా, సంపుటి 6, పుట 52, ఉమ్ముల్ మోమినీన్ జైనబ్ బిన్త్ ఖుజైమా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1999)

వీరి మిగిలిన ప్రస్తావన నేను ముందుగానే ప్రస్తావించాను.

తదుపరి ప్రస్తావన హజ్రత్ స్వాలిహ్ షుఖ్రాన్ రజి గారిది. కొందరి దృష్టిలో హజ్రత్ షుఖ్రాన్ రజి మరియు హజ్రతల్ ఉమ్మే అయిమాన్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికి తమ తండ్రి గారి నుండి వారసత్వ ఆస్తిగా లభించారు. (అల్ అసాబతు ఫి త్తమీజి స్వహాబ, భాగం 3, పుట 284, షుఖ్రాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995) బానిసలు. బదర్ యుద్ధం తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వతంత్రాన్ని ప్రకటించారు. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతుస్సహాబ, భాగం 2, పుట 636, షుఖ్రాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత ఏ ఏ వ్యక్తులకు స్నానం చేయించే భాగ్యము లభించినదో వారిలో హజ్రత్ స్వాలిహ్ షుఖ్రాన్ రజి కూడ ఉన్నారు. వారే కాకుండా మరో 8 మంది దైవ ప్రవక్త కుటుంబ సభ్యులు కూడ ఉన్నారు. (అత్తాబ్ఖాతుల్ కుబ్రా భాగం 3, పుట 36-37, ప్రచురణ దారుల్ అహ్యా ఉత్తారాసుల్ అరబి 1996)

మస్నద్‌ఇమాం అహ్మద్ బిన్ హంబల్ కథనము ప్రకారం హజ్రత్ స్వాలిహ్ రజికు మరొక భాగ్యము కూడ లభించినది. స్నానం చేయించు అంశంను గూర్చిని ప్రస్తావనయే. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు స్నానం చేయిస్తున్న తరుణంలో నీళ్ళు పోస్తున్న అనుచరులలో హజ్రత్ స్వాలిహ్ షుఖ్రాన్ రజి మరియు హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజి గార్లు కూడ ఉన్నారు. కావున మరల కథనములో ఇలా గలదు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. ప్రజలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు స్నానం చేయించుటకు ఏకమైనప్పుడు కేవలం ఇంట్లో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుటుంబసభ్యులు మాత్రమే ఉన్నారు. హుజూర్ (స) గారి పిన్నాన్న హజ్రత్ అబ్బాస్ రజి, మరియు హజ్రత్ అలీ రజి, హజ్రత్ ఫజల్ బిన్ అబ్బాస్ రజి, హజ్రత్ ఖసమ్ బిన్ అబ్బాస్ రజి, హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజి మరియు హజ్రత్ స్వాలిహ్ షుఖ్రాన్ రజి, హుజూర్ (స) గారి స్వతంత్ర బానిస. అక్కడే గుమ్మం ముందు నిలిచి ఉన్నటు వంటి బనూ ఔఫ్ బిన్ ఖజ్‌రజ్ తెగకు చెందిన హజ్రత్ ఔస్ బిన్ ఖౌలియా అన్సారీ బద్రీ గారు కూడ పాల్గొన్నారు. వారు హజ్రత్ అలీ రజిని పిలిచి ఇలా అన్నారు. ఓ అలీ! నేను నీతో అల్లాహ్ ప్రమాణంగా చెబుతున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి విషయంలో మాకు కూడ హక్కును కల్పించుము. హజ్రత్ అలీ రజి వారితో "మీరు గదిలోకి రండి" అని అన్నారు. కావున వారు కూడ వచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు స్నానం చేయించు సమయంలో అక్కడే ఉన్నారు. కాని వారు మాత్రం స్నానం చేయించడంలో పాలుపంచుకోలేదు. కథకుడు మరల ఇలా తెలిపాడు. హజ్రత్ అలీ రజి గారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికి తమ యదతో సహాయాన్ని ఇస్తూ కూర్చొబెట్టినారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి చొక్కా హుజూర్ (స) గారి శరీరంపైనే ఉన్నది. హజ్రత్ అబ్బాస్ రజి, ఫజల్ మరియు నసమ్‌లు హజ్రత్ అలీ రజితో పాటు హుజూర్ (స) ను ప్రక్కకు త్రిప్పుచున్నారు. హజ్రత్ ఉసామా రజి మరియు హజ్రత్ స్వాలిహ్ షుఖ్రాన్ రజిలు నీళ్ళు పోస్తున్నారు. హజ్రత్ అలీ రజి హుజూర్ (స)కు స్నానం చేయిస్తున్నారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 1, పుట 682-683, హదీస్ సంఖ్య 2357, ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ లిబ్నాన్ ప్రచురణ 1998)

అల్లామా బిలాజరి రహ్మా గారు ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి గారు హజ్రత్ షుఖ్రాన్ రజి గారి కుమారుడైన సాహెబ్జాదహ్ అబ్దుర్రహ్మాన్ బిన్ షుఖ్రాన్ ను హజ్రత్ అబూ మూసా అష్రీ రజి వైపు పంపించారు. ఈ క్రమంలో ఇలా వ్రాసారు. నేను మీ వద్దకు ఒక సత్పుర్శుడు మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వతంత్ర బానిసైన అబ్దుర్రహ్మాన్ బిన్ స్వాలిహ్ షుఖ్రాన్‌ను పంపుచున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో వారి తండ్రికి ఉన్నటు వంటి గౌరవం ప్రకారం నీవు వారితో వ్యవహరించుము. (అల్ అసాబ ఫిత్తమీజు స్వహాబ, భాగం 5, పుట 31, అబ్దుర్రహ్మాన్ బిన్ షుఖ్రాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)

మరొక కథనములో ఈ విధముగా గలదు. అల్లామా బఘ్వీ ఇలా తెలిపారు. హజ్రత్ షుఖ్రాన్ రజి మదీనాలో జీవించసాగారు. మరియు వారికి మరొక ఇళ్ళు బస్రాలో కూడ ఉన్నది. (అల్ అసాబ ఫిత్తమీజు స్వహాబ, భాగం 3, పుట 285, షుఖ్రాన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)

హజ్రత్ ఉమర్ రజి గారి ఖిలాఫత్ కాలంలో వారు రజి మృతి చెందారు.

(ఇమ్తిఅల్ అస్మాఅ సంపుటి 6, పుట 316, ఫసల్ ఫీ జికర్ మౌలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1999)

వారి కుటుంబానికి చెందిన చివరి వ్యక్తి హారున్ రషీద్ గారి పాలన కాలంలో మదీనాలో చనిపోయారు. అదే విధముగా బస్రాలో కూడ వారి వంశానికి చెందిన ఒక వ్యక్తి ఉండేవాడు. మస్అబ్ ఇలా తెలిపాడు. ఆ వ్యక్తి వారసత్వం అతని తరువాత కొనసాగిందా లేదా అనే విషయం నాకు తెలియదు. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతు స్వహాబ, సంపుటి 2, పుట 636, షుఖ్రాన్‌దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హజ్రత్ స్వాలిహ్ షుఖ్రాన్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఒక గాడిదపై కూర్చొని ఖైబర్ వైపు ప్రయాణిస్తుండగా నేను చూశాను. ఆ సమయంలో హుజూర్ (స) సంజ్ఞలతో నమాజ్ సల్పుచున్నారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 5, పుట 505, 506, హదీస్ షుఖ్రాన్ మౌలా రసూలుల్లాహ్, హదీస్ సంఖ్య 16137, ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998) అనగా గాడిదపై ప్రయాణిస్తూ నమాజ్ చదువుచున్నారు. ప్రయాణంలో నమాజ్ చేయవచ్చునా? లేదా? అనే సమస్యకు కూడ ఇక్కడ సమాధానం దొరికింది.

హజ్రత్ మాలిక్ బిన్ దుఖ్ఖుమ్ రజి కూడ ఒక అనుచరులే. వీరిని గూర్చిన కొంత ప్రస్తావన కూడ మిగిలి యున్నది. వారిని గూర్చి ఈ విధముగా లిఖించబడి యున్నది. హజ్రత్ మాలిక్ బిన్ దుఖ్ఖుమ్ గారి పూర్తి పేరు మాలిక్ బిన్ దుఖ్ఖుమ్ మరియు ఇబ్నే దుఖ్ఖుమ్ అని పేర్కొనడం జరిగింది. (సహి బుఖారి, కితాబుస్సలాతు, బాబుల్ మసాజిద్ ఫిల్ బుయూత్, హదీస్ సంఖ్య 425)(ముతాలిఅల్ అన్వారు అల సిహాహ్ ఆసార్ సంపుటి 3, పుట 62, వజారతుల్ అవ్ఖాఫ్ ఖతర్ 2012 మక్తబతు

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

ష్షామిలతు)

వారి రజి తండ్రి పేరు దుఖ్షుమ్ బిన్ మర్‌జఖా కాగా, వారిని దుఖ్షుమ్ బిన్ మాలిక్ బిన్ దుఖ్షుమ్ బిన్ మర్‌ఖుఖ అని కూడ పిలిచేవారు. వారి తల్లి పేరు ఉమైరహ్ బిన్త్ సఅద (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, భాగం 3, పుట 414, మాలిక్ బిన్ దుఖ్షుమ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990)( సీరతు ఇబ్నే హష్షామ్, సంపుటి 2, పుట 336, శీర్షిక మిన్ బని దఅద్, దారుల్ కుతుబుల్ అరబి బెహ్‌రూత్ లిబ్నాన్ 1990)

హ్జ్రత్ మాలిక్ రజి గారి వివాహం జమీలా బిన్త్ ఉబై బిన్ సులూల్ గారితో జరిగింది. ఈమే దాంబికుల నాయకుడైన అబ్దుల్లాహ్ బిన్ ఉబైబిన్ సులూల్ గారి చెల్లలు. (ఉసదుల్ ఘాబా, ఫీ మాఅరుఫతుస్సహాబ, భాగం 7, పుట 52-53, జమీలా బిన్త్ ఉబై బిన్ సులూల్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1994)

సుహైల్ బిన్ అమర్‌ను ఖైదిగా బంధించినప్పుడు హ్జ్రత్ మాలిక్ రజి గారు ఈ క్రిది పంక్తులకు పలికాడు.

అసరుతూ సుహైలన్ ఫలా అబ్‌ఘగీ
అసీరన్ బిహీ మిన్ జమీఇల్ ఉమమ్
వఖిందపు తఅలము అన్నల్ ఫతా
ఫతాహ్ సుభహైలున్ ఇజా యుజ్జలం
జరబ్‌తు బిజీ షఫిరి హత్తన్‌సనా
వ అక్‌రహ్‌తు నఫిసీ అలా జిల్ అలమ్.

అనగా నేను సుహైల్‌ను బంధించాను. ఇతని బదులుగా నేను ఈ జాతులన్నింటిలో మరెవరిని కూడ ఖైదిగా బంధించాలనుకోవడం లేదు. బనూ ఖిందాఫ్ వారు సుహైలే వారి తెగలో అందరి కంటే వీరుడని ఎరుగుదురు. వారిపై దౌర్జన్యం చేయబడినప్పుడు. నేను పతాకం పట్టుకున్నవాడిపై దాడి చేశాను. ఫలితముగా అతడు వంగిపోయాడు. నేను పెదాలు కోసుకపోయిన వ్యక్తితో అనగా సుహైల్ బిన్ అమర్ తో తప్పని పరిస్థితులలో యుద్ధం చేయవలసి వచ్చింది. (సీరత్ ఇబ్నే హష్షామ్, భాగం 2, పుట 290-291, శీర్షిక అమర్ సుహైల్ బిన్ అమర్ వ వఫదావు, దారుల్ కుతుబుల్ అరబీ బెహ్‌రూత్ 1990)

బదర్ యుద్ధంలో చేయబడిన ఖైదీలను గూర్చి ఉసదుల్ ఘాబాలో ఈ విధముగా ఒక కథనము గలదు. అబూ స్వాలిహ్ హ్జ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. అబూ యుసర్ మాలిక్ బిన్ దుఖ్షుమ్ ఔఫీ మరియు తారీఖ్ బిన్ ఉబైదహ్ అన్సారీ లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాతో ఈ యుద్ధంలో ఎవరినైన మృత్యువు ఒడిలోకి చేర్చినచో వారికి ఇంతగా లభిస్తుందని, ఎవరినైన బంధించినచో వారికి ఇంతగా లభించును. మేము 70 మందిని మృత్యువు ఒడిలోకి చేర్చాము. మరో 70 మందిని బంధించాము. అప్పుడు హ్జ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి ఇలా విన్నవించు కున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మేము కూడ వారి వలే యుద్ధంలో పాల్గొనేవారము. కాని మేము ముసల్మానులను కాపాడాలనే ఉద్దేశంతోనే వెనుక ఉండిపోయాము. యుద్ధ సంపద తక్కువగా ఉన్నది. కాని ప్రజలు మాత్రం ఎక్కువగా ఉన్నారు. ఒకవేళ మీరు వారికి మీరు చేసిన వాగ్దానం ప్రకారంగా అంతగా ఇచ్చినచో కొందరికి ఏమియును మిగులదు. అలా వారు మాట్లాడుకొను చుండగానే అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరింపజేశాడు. అనగా యస్‌అలూనక అనిల్ అన్ఫాలి ఖులిల్ అన్ఫాలు లిల్లాహి వర్రసూలి (అన్‌ఫాల్:2) అనగా ఓ రసూలుల్లాహ్! ప్రజలు నిన్ను యుద్ధ సంపదను గూర్చి ప్రశ్నించెదరు. కావున నీవు వారికి యుద్ధ సంపద అల్లాహ్ మరియు అతని ప్రవక్త కే చెందును అని సమాధానం ఇవ్వుము. (ఉసదుల్ ఘాబా ఫీ మాఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 69-70, తారీఖు ఇబ్నే ఉబైదహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

ఉహద్ యుద్ధంలో హ్జ్రత్ మాలిక్ బిన్ దుఖ్షామ్ రజి హ్జ్రత్ ఖారిజ బిన్ జైద్ రజి ప్రక్క నుండి వెళ్ళుచున్నారు. హ్జ్రత్ ఖారిజా రజి గాయపడి నిస్సహాయ స్థితిలో కూర్చున్నారు. వారికి 13 తీవ్ర గాయాలైనాయి. హ్జ్రత్ మాలిక్ రజి వారితో ఇలా అన్నారు. హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరుడైనా విషయం మీకు తెలియదా?. అందుకు హ్జ్రత్ ఖారిజా రజి వారితో ఇలా అన్నారు. ఒకవేళ హుజూర్ (స) అమరులైనచో నిశ్చయముగా అల్లాహ్ అజేయుడు. అతడు ఎన్నడు మరణించడు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశాన్ని చేరవేసినారు. ఫఖాతిల్ అన్ దీనిక . కావున నీవు కూడ నీ ధర్మము కోసం యుద్ధం చేయుము. (కితాబుల్ మఘాజి లిల్ వఖ్దిల్ సంపుటి 1, పుట 280, ఘజ్వ ఉహద్, ఆలముల్ కుతుబ్1984)

మరొక కథనములో ఈ ఘటనను గూర్చి ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారనే తప్పుడు ప్రచారం విస్తరించినప్పుడు హ్జ్రత్ మాలిక్ బిన్ దుఖ్షామ్ రజి హ్జ్రత్ ఖారిజ బిన్ జైద్ రజి ముందు నుండి వెళ్ళుచున్నారు. అప్పుడు వారు అక్కడ కూర్చొని ఉన్నారు. వారి శరీరంపై 13 తీవ్రమైన గాయాలైనాయి. హ్జ్రత్ మాలిక్ రజి వారితో " ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే విషయం మీకు తెలియునా?" అని అడుగగా, అందుకు హ్జ్రత్ ఖారిజ రజి " ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనచో నిశ్చయముగా అల్లాహ్ సజీవంగా ఉండువాడు, ఎన్నడు మరణం లేనివాడు. అదే విధముగా నిశ్చయముగా వారు (స) సందేశాన్ని అనగా ఇస్లాం సందేశాన్ని అందించినారు. కావున మన ధర్మం కోసం మన పోరాడవలెను అని అన్నారు. కథకుడు ఇలా తెలిపారు. ఆ తరువాత హ్జ్రత్ మాలిక్ రజి హ్జ్రత్ సఅద్ బిన్ రబీఅ రజి ప్రక్కనుండి వెళ్ళుచుండగా వారికి 12 తీవ్రమైన గాయాలు అయినట్లుగా కనిపించాయి. హ్జ్రత్ మాలిక్ రజి హ్జ్రత్ సఅద్ రజితో ఇలా అన్నారు. హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైన విషయం మీకు తెలుసునా?. హ్జ్రత్ సఅద్ రజి సమాధానంగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ దేవుని సందేశాన్ని చేరవేసినారు. కావున తమ ధర్మాన్ని కాపాడుకోవడం కోసం పోరాడుము. ఎందుకునగా అల్లాహ్ సజీవుడు. అతనికి ఎన్నడుమరణం రాదు అని అన్నాడు. (ఇమ్‌తాఅల్ అస్మాఅ సంపుటి 1, పుట 165, ఘజ్వా ఉహద్ , ఖబర్ ఖారిజ బిన్ జైద్ శీర్షిక)

మరొక కథనములో ఈ విధముగా గలదు. వారిలో అనేకులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో ఇలా విన్నవించుకున్నారు. అతడు అనగా హ్జ్రత్ మాలిక్ బిన్ దుఖ్షామ్ దాంబికులకు స్థావరాన్ని ఇస్తున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. అతడు నమాజ్ చదవడం లేదా? మీరు అతడు దాంబికుడు అని అంటున్నారు. అతడు నమాజ్‌లు చదవడం లేదా? . అందుకు ప్రజలు చదువుచున్నాడు అని సమాధానం ఇచ్చారు. ఓ రసూలుల్లాహ్ అతడు నమాజ్‌లను చదువుచున్నాడు. కాని నమాజ్‌లను అర్థం లేకుండా చదువుతున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు సార్లు ఇలా అన్నారు. నమాజ్ చదువేవారిని హతమార్చడానికి నాకు అనుమతి లేదు. (అల్ ముఅజముల్ కబీర్, లిత్త్రిబానీ, బాబుల్ అయిన్, మా అస్నాదు ఉత్బాన్ బిన్ మాలిక్, కథనము సంఖ్య 44, భాగం 18, పుట 26, మక్తబ ఇబ్నే తైమియా ఖాహిరహ్)

నేటి ముసల్మానులకు కూడ ఇదొక గుణపాఠమే.

మరొక కథనము ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ మాలిక్ బిన్ దుఖ్షామ్ రజితో హ్జ్రత్ మఅన్ బిన్ అద్ది రజిగారి సోదరుడైన హ్జ్రత్ ఆసిం బిన్ అద్ది రజిను మస్జిద్ జిరార్‌ను కూల్చివేయడం కోసం పంపించారు. (అల్ ముంతజీం ఫిత్తారీఖుల్ ములూకు వల్ ఉమమ్ అజ్ అల్లామా జోజి, సంపుటి 5, పుట 216, ఆసిం బిన్ అద్ది, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్)

హ్జ్రత్ మాలిక్ రజిను గూర్చి వారి వంశం ముందుకు సాగాలేదని తెలుస్తుంది. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, భాగం 3, పుట 415, మాలిక్ బిన్ దుఖ్షామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990)

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

మరల హ్జ్రత్ ఉఖ్ఖాషా బిన్ మిహ్సన్ రజికు చెందిన కొంత ప్రస్తావన గలదు. వారి పేరు ఉఖ్ఖాషా. వారి తండ్రి పేరు మిహ్సన్ బిన్ ఉర్సాన్. అబూ మిహ్సన్ అని వారిని పిలుచుకునేవారు. హ్జ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు గారి ఖిలాఫత్ కాలంలో అనగా హిజ్రి 12వ సంవత్సరంలో వీరు అమరులైనారు. (ఉసదుల్ ఘాబా, ఫి మారిఫతుస్సహాబ, సంపుటి 4, పుట 64-65, ఉఖ్ఖాషా బిన్ మిహ్సన్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

ఇమాం షాఅబీ రహ్మా గారు ఉఖ్ఖాషా గారిని ఈ క్రింది పదాలలో ప్రశంసించారు. ఒక వ్యక్తి స్వర్గవాసుడు. కాని అతడు ఈ భూమండలంపై విధేయతతో నడుచుకునేవాడు. అతడే ఉఖ్ఖాషా బిన్ మిహ్సన్. (హుల్యతుల్ అవ్లియా వ త్తబ్ఖాతుల్ అస్ఫియా, సంపుటి 4 పుట 315-316, ఆమిర్ బిన్ షరహీల్ షోఅబ, దారుల్ ఫికర్ బెహ్రూత్ 1996)

హిజ్రి రెండవ సంవత్సరం బదర్ యుద్ధం జరిగిన వెంటనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజిను ఒక యుద్ధానికి పంపించారు. ఆ యుద్ధంలో హ్జ్రత్ ఉఖ్ఖాషా బిన్ మిహ్సన్ రజికూడ పాల్గొన్నారు. (సీరతుల్ హల్బియతు, భాగం 3, పుట 219, సిరియా హ్జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

(సీరతే హల్బియాలో ఈ విధముగా గలదు. ఉహద్ యుద్ధం సమయంలో ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిరంతరం తమ విల్లుతో బాణాలు సంధిస్తూనే ఉన్నారు. ఆ విల్లు పేరు కథ్థూమ్. ఎందుకనగా ఈ విల్లుతో బాణాలు వేసేటప్పుడు దాని నుండి ఏ మాత్రం శబ్దం వచ్చేది కాదు. అలా నిరంతరం విల్లుతో బాణాలు వేయడం వలన ఆ విల్లు యొక్క ఒక భాగం విరిగిపోయింది. మరొక కథనములో ఈ విధముగా గలదు. హుజూర్ (స) గారి విల్లుయొక్క ఒక కొన విరిగిపోయింది. కావున దానిని గుడ్డతో కట్టిపెట్టారు. మొత్తానికి నిరంతరం బాణాలు వేయడం వలన ఆ విల్లు విరిగిపోయింది. హుజూర్ (స) చేతిలో ఒక అరచేతికి సమానమైన దారమే మిగిలియున్నది. హ్జ్రత్ ఉఖ్ఖాషా బిన్ మిహ్సన్ రజి ఆ విల్లు అంచులను కట్టడం కోసం హుజూర్ (స) చేతిలో నుండి తీసుకున్నారు. కాని ఆ దారం చిన్నదై పోయింది. వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! ఈ దారం చిన్నదైపోయింది. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. దానిని లాగుము అది సరిపోతుంది అని అన్నారు. హ్జ్రత్ ఉఖ్ఖాషా రజి ఇలా తెలిపారు. ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యతో అవతరింపజేసిన దేవుని ప్రమాణం! నేను ఆ దారాన్ని లాగగా అది ఎంత పెద్దదిగా సాగినదనగా నేను ఆ విల్లుకు రెండు ముడులు వేసిన తరువాత కూడ నిర్భయముగా ఆ విల్లును కట్టిపెట్టాను. (సీరతుల్ హల్బియా, భాగం 2, పుట 311, ఘాజ్వా ఉహద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హిజ్రి 6వ సంవత్సరంలో ఉయైయినా బిన్ హిసన్ ఘుత్ఫాన్‌కు చెందిన ఆశ్వదళ సహకారంతో ఘాబా అనే ప్రాంతంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పాలిచ్చు ఒంటెలపై దాడి చేశాడు.

ఆ ప్రాంతంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒంటెలను మేపేవారు. అది ఒక కంచె. ఘాబాలో బనూ ఘిఫ్ఫార్‌కు చెందిన ఒక ఒక పురుషుడు, మరియు ఒక స్త్రీ ఉండేవారు. శత్రువులు దాడి చేసి ఆ కాపాల దారుడిని హతమార్చి, ఆ మహిళను ఒంటెలతో పాటు తీసుకెళ్ళారు. ఈ ఘటనను గూర్చి అందరికంటే ముందుగా హ్జ్రత్ సల్మా బిన్ అక్వా రజికు తెలిసింది. వారు ఉదయం వేళ ఘాబా వైపు బయలుదేరినారు. వారితో ఆటు హ్జ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి గారి సేవకుడు మరియు అతనితో పాటు ఒక గుర్రము కూడ ఉన్నది. వారు సనియ్యతుల్ వదాఅ ప్రాంతానికి చేరుకోగా వారికి శత్రువులలో కొందరి గుర్రాలు సలఅ గుట్టపై నుండి వెళ్ళడం కనిపించాయి. అందువలన సలఅ గుట్టకు ఒక వైపు నుండి పైకి ఎక్కుతూ వెనకాల సహాయం కోసం నా ప్రజలను పిలిచాను. ఆ తరువాత నేను ఆ విద్రోహులను వెంబడించుటకు వేట జంతువు వలె వేగంగా పరుగెత్తాను. అలా వారి వరకు చేరుకున్నాను. వారిపై బాణాలు కురిపించాను. గుర్రపు స్వారీ దళం వారిపై చూసినప్పుడు హ్జ్రత్ సల్మా పారిపోయేది. ఆ తరువాత తిరిగి వచ్చి వారిపై బాణాలు కురిపించేవారు. ఈ ఘటనను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా ప్రమాదంను గూర్చి హుజూర్ (స) మదీనాలో ప్రకటన చేశారు. అశ్వదళ సైనికులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నారు. ఆయా అశ్వదళంలో హ్జ్రత్ ఉఖ్ఖాషా బిన్ మిహ్సన్ రజి మరియు ఇతర అనుచరులు కూడ ఉన్నారు. ఈ యుద్ధంలో హ్జ్రత్ ఉఖ్ఖాషా బిన్ మిహ్సన్ రజి అవ్‌బార్ మరియు అతని కుమారుడు అమర్ బిన్ అవ్‌బార్‌ను చేరుకున్నారు. వారు ఇద్దరు ఒక ఒంటెపైనే పారిపోతున్నారు. హ్జ్రత్ ఉఖ్ఖాషా రజి వారిని ఒక భర్చితోనే మట్టు పెట్టారు. వారి ఇద్దరిని హతమార్చారు. వారు దొంగలిస్తున్న కొన్ని ఒంటెలను తిరిగి తీసుకవచ్చారు. (సీరయే అల్లాముల్ నబిలా, భాగం 2, పుట 5-7, ఘజ్వా జీ ఖర్ద్ మోఅస్ససతుర్రిసాలతు బెహ్రూత్ 1996)

మరల హ్జ్రత్ ఖారిజా బిన్ జైద్ రజి గారి ప్రస్తావన గలదు. వారిని అబూ జైద్ అని పిలుచుకునేవారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, భాగం 3, పుట 397, ఖారిజ బిన్ జైద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హ్జ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి, హ్జ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి మరియు హ్జ్రత్ ఖారిజ బిన్ జైద్ రజిలు యూద ధర్మపండితులను తౌరాత్‌లో ఉన్నటు వంటి కొన్ని అంశాలను గూర్చి అడిగారు. అందుకు వారి పండితులు వాటికి సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు. సత్యాన్ని దాచిపెట్టారు. అందువలన అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరింపజేశాడు. ఇన్నల్లజీనా యక్‌తుమూన మా అన్‌జల్‌నా మినల్ బైయ్యినాతి వల్ హుదా మిమ్ బాఅది మా బయ్యన్నాహు లిన్నాసి ఫిల్ కితాబి ఉలాయిక యల్ అన్‌ఉముల్లాహు వ యల్‌అనుహు ముల్ ల్లాయినూన్ (బఖ్రాహ్: 160) నిశ్చయముగా వారు మేము స్పష్టముగా అవతరింపజేసిన సంకేతాలను, సంపూర్ణ మార్గదర్శకాలను దాచిపెట్టినారు. ఆ తరువాత కూడ మేము గ్రంథములో వాటిని ప్రజల కోసం ఎంతో వివరముగా తెలియపరిచాము. అల్లాహ్ తాలా వీరినే శపించాడు. వారినే శపించు వారందరు శపిస్తుంటారు. (తఫ్సీరే తిబ్రి, భాగం 3, పుట 250, మక్తబతుల్ ఇబ్నే తైమియతుల్ ఖాహిరతు)

ఆ తరువాత జియాద్ బిన్ లబీద్ రజి గారి ప్రస్తావన గలదు. వారిని అబూ అబ్దుల్లాహ్ అని పిలిచుకుంటారు. వారి అన్సారులకు చెందిన ఖజ్‌రజ్ తెగలోని బనూ బయాజ బిన్ ఆమిర్ అనే ఉపశాఖకు చెందినవారు. వారి రజి వంశీయులు మదీనా మరియు బగ్దాద్ నగరాలలో నివసించేవారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, భాగం 3, పుట 448, జియాద్ బిన్ లబీద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

వారిని గూర్చి జిహ్వాక్ బిన్ నుఅమాన్ ఇలా తెలిపారు. మస్రూఖ్ బిన్ వాయిల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి అఖీఖ్ అనే లోతట్టు ప్రాంతం నుండి వచ్చారు. (అరబ్‌లో ఎన్నో లోతట్టు ప్రాంతాలకు, గుహలకు, ఇతర ప్రాంతాలకు అఖీఖ్ అనే పేర్లు ఉన్నాయి. అన్నిటికంటే ప్రముఖమైన అఖీఖ్ ప్రాంతం మాత్రం మదీనాకు పశ్చిమ దిశలో ఉంటుంది. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మదీనా నుండి మక్కాకు వెళ్ళవలసిన మార్గం ఈ అఖీఖ్ ప్రాంతం నుండే గలదు. ఈ మార్గం జుల్ హులైఫా వరకు చేర్చుతుంది. లిఖించువారు ఇలా వ్రాసారు. నేడు కూడ ఈ మార్గమే కొనసాగుచున్నది) ఆ తరువాత వారు ఇస్లాంను స్వీకరించారు. ఇస్లాంపై స్థిరముగా నిలిచి ఉన్నారు. వారు ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు మా జాతి ప్రజలకు ఇస్లాంను గూర్చి బోధించుటకు ఒక వ్యక్తిని పంపించుము. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారి జాతి వైపు హ్జ్రత్ జియాద్ బిన్ లబీద్ అన్సారీ రజిను పంపించారు. (అల్ ముఅజముల్ కబీర్, భాగం 20, పుట 336, హదీస్ 795, మిన్ అస్మా మస్రూఖ్, మస్రూఖ్ బిన్ వాహిలుల్

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గే ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

**దుఆ ఆశించువారు:** *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


**సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్**



**SABIR BURQA HOUSE**
**ALL TYPES OF READYMADE BURQA**
**ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును**
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

హజరమి, మక్తబతు ఇబ్నే తైమియతుల్ ఖాహిరహ్) (ఉర్దూ దాయిరా మాఆరుపు ఇస్లాం, సంపుటి 13, పుట 414, దానిష్ గా పంజాబ్, లాహోర్ 2005)

హజ్రత్ జియాద్ రజి హిజ్రి 41వ సంవత్సరంలో హజ్రత్ ముఆవియా రజి పరిపాలన కాలపు ప్రారంభంలో మృతి చెందారు. తిబ్రానీ ఇలా వ్రాసాడు. హజ్రత్ జియాద్ రజి కూఫాలో ఉండేవారు. ముస్లిం మరియు ఇబ్నే హబ్బాన్‌లు మాత్రం వారు సిరియాలో ఉండేవారని పేర్కొన్నారు. ఇబ్నే హబ్బాన్ మరల ఇలా తెలిపారు. వారు ధర్మశాస్త్ర జ్ఞాన అనుచరులలో ఒకరు. (తహ్‌జీబుల్ తహ్‌జీబ్, భాగం 1, పుట 652-653, జియాద్ బిన్ లబీద్ బిన్ సఅలబ, మోఅస్ససతుర్రిసాలతు బెహ్‌రూత్ 2014)

హజ్రత్ జియాద్ బిన్ లబీద్ రజి ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏదో వస్తువును గూర్చి ప్రస్తావించారు. ఆపై ఇలా అన్నారు. ఈ ఘటన విజ్ఞానం కనుమరుగుఅయ్యే సమయంలో జరుగుతుంది. అందుకు నేను ఓ రసూలుల్లాహ్ (స)! మేము ఖుర్‌ఆన్‌ను పఠిస్తుండగా, మా పిల్లలకు ఖుర్‌ఆన్ నేర్పుచుండగా, మా పిల్లలు వారి పిల్లలకు ప్రళయ దినము వరకు ఖుర్‌ఆన్‌ను నేర్పుచుండగా విజ్ఞానం ఎలా కనుమరుగు అవుతుంది? అని అడిగాను. ఖుర్‌ఆన్ పారయణం కొనసాగుతున్నా కూడ విజ్ఞానం ఎలా కనుమరుగు అవుతుంది?. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. అల్లాహ్ నీకు మేలు చేయును గాకా!. ఓ జియాద్! నేను నిన్ను మదీనాలో అందరి కంటే ఎక్కువ తెలివి గలవాడివి అని భావిస్తున్నాను. యూదులు, క్రైస్తవులు తౌరాత్ మరియు ఇంజీల్‌ను పఠించడం లేదా?. వారి మధ్యలో ఆ రెండు ఉన్నాయి కదా! కాని వారు ఏ ఒక్కదానిని కూడ అనుసరించడం లేదు. (సునన్ ఇబ్నే మాజి, కితాబుల్ ఫతన్, బాబ్ జహాబుల్ ఖుర్‌ఆన్ వల్ ఇల్మ్. హదీస్ 4048) ముసల్మానులు ఖుర్‌ఆన్‌ను పఠిస్తారు, కాని అందుకు అనుకూలంగా నడుచుకోనప్పుడు విజ్ఞానం కనుమరుగు అవుతుంది. నేడు మనం ఈ దృశ్యాలనే చూస్తున్నాము.

మరల యజీద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఖుసైత్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఇక్రమా బిన్ అబూ జహల్ ను 500 మంది ముసల్మానులతో హజ్రత్ జియాద్ బిన్ లబీద్ రజి మరియు హజ్రత్ ముహాజిర్ బిన్ అబూ ఉమయ్య రజికు సహాయం అందించమని పంపించారు. వీరు వారి వద్దకు చేరుకునేసరికి వారు యమన్‌లో ఉన్నటు వంటి నుజైరహ్ ప్రాంతాన్ని జయించారు. అయినా కూడ హజ్రత్ జియాద్ బిన్ లబీద్ రజి వారిని కూడ యుద్ధ సంపదలో భాగస్వాములను చేశారు. విజయం సాధించిన తరువాత ఈ సైన్యం చేరుకున్నది. ఇమాం షాఫి రహ్మ ఇలా తెలిపారు. హజ్రత్ జియాద్ రజి ఈ వ్యవహారంను గూర్చి హజ్రత్ అబూబకర్ రజిను వ్రాసి పంపారు. హజ్రత్ అబూబకర్ రజి వారికి ఈ విధముగా సమాధానం పంపారు. ఎవరైతే యుద్ధంలో పాల్గొన్నారో వారికే యుద్ధ సంపదలో హక్కు ఉంటుంది. వారి దృష్టిలో ఇక్రమాకు ఎలాంటి హక్కు ఉండదు. ఎందుకనగా వారు యుద్ధంలో పాల్గొనలేదు. హజ్రత్ జియాద్ రజి తమ మిత్రులతో ఈ విషయాన్ని గూర్చి చర్చించగా వారు ఇక్రమా మరియు వారి మిత్రులందరికి మనస్ఫూర్తిగా యుద్ధ సంపదలో భాగస్వామ్యం చేశారు. (కితాబుల్ సుననుల్ కిబ్రా, భాగం 9, పుట 86, కితాబుల్ సీర్, బాబుల్ ఘనీమతు మన్ షహదుల్ వఖఅతు, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

మరల హజ్రత్ ఖాలిద్ బిన్ బుకైర్ రజి ప్రస్తావన గలదు. బుకైర్ బిన్ అబ్దేయా లైల్ ఇంట్లో వీరు జన్మించారు. బనూ సఅద్ తెగకు చెందినవారు. ఈ తెగ వారు బనూ అద్ది తెగకు మిత్రపక్షకులు. (ఉసదుల్ ఘాబా, సంపుటి 2, పుట 194, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా తెలిపారు. మమ్ములను అయాస్ మరియు అతని సోదరులు ఆఖిల్, ఖాలిద్ మరియు ఆమిర్‌లు కాకుండా మరేవరు కూడ 4గురికి 4గురు సోదరులు బదర్ యుద్ధంలో పాల్గొన్నట్లుగా తెలియదు. ఆ నలుగురు సోదరులు ఒకేసారి ప్రస్థానం చేశారు, నలుగురు మదీనాలోని రిఫాఅ బిన్ అబ్దుల్ మంజిర్ ఇంట్లో నివాసం ఉన్నారు. (అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ, భాగం 1, పుట 310, అయాస్ బిన్ అబూ బుకైర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

ఇబ్నే ఇస్‌హాఖ్ మరల ఇలా తెలిపారు. ఉహద్ యుద్ధం తరువాత అజల్ మరియు ఖారఅ తెగలకు చెందిన కొందరు వ్యక్తులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సన్నిధికి వచ్చి ఈ విధముగా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మాలో ఇస్లాం పట్ల ఆసక్తి పెరుగుతున్నది. మీరు మా కోసం అనుచరులలో కొందరిని మా ప్రజల వద్దకు పంపించండి. తద్వారా వారు మా జాతి ప్రజలకు ధర్మము మరియు ధార్మిక బోధనలను నేర్పుతూ, ఖుర్‌ఆన్‌ను చదవడం నేర్పిస్తారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైమి వసల్లం హజ్రత్ మర్సద్ బిన్ అబూ మర్సద్ రజి నాయకత్వంలో 6 గురు అనుచరులను వారితో పాటు పంపించారు. ఆ ఆరుగురిలో హజ్రత్ ఖాలిద్ బిన్ బుకీర్ రజి కూడ ఉన్నారు. ఆ ఆరుగురిని ఆ తెగలవారు మోసపూరితంగా హత్య చేశారు, వారు వారికి ధర్మమును నేర్పించుటకు వెళ్ళుచుండెను. (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 591-952, జికర్ యౌముర్రజీఉ ఫి సనతు సలాసు, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

మరల హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజి గారి ప్రస్తావన గలదు. వారిని అబూ యఖ్‌జాన్ అని కూడ పిలుచుకుంటారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, భాగం 3, పుట 187, అమ్మార్ బిన్ యాసిర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

వీరిని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి చారిత్రక గ్రంథాల నుండి ఆధారాలను సేకరించి ఇలా పేర్కొన్నారు. " ఒకసారి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అమ్మార్ రజి పేరు గల సేవకుని ప్రక్క నుండి వెళ్ళుచున్న తరుణంలో వారు ఎక్కి ఎక్కి పడి ఏడ్వడాన్ని, కన్నీరును తుడ్చుకోవడాన్ని చూశారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చూసి అమ్మార్ ఏమైంది? అని అడిగారు. అందుకు అమ్మార్ ఓ రసూలుల్లాహ్! చాలా చెడు జరిగింది. వారు నన్ను కొడుతూనే ఉన్నారు. అనగా శత్రువులు కొట్టారు. బాధిస్తూనే ఉన్నారు. నా నోటి నుండి మీకు వ్యతిరేకముగా మరియు విగ్రహాలకు అనుకూలంగా పదాలు వెలువడనంత వరకు వారు నన్ను బాదుతూనే ఉన్నారు అని చెప్పాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలాగైనచో నీవు నీ మనస్సులో ఏ భావనలను కల్గియున్నావు? అని అడిగారు. అందుకు అమ్మార్ నేను నా మనస్సులో అచంచలమైన విశ్వాసాన్ని భావిస్తున్నాను, నోటితో మాత్రం మీకు వ్యతిరేకముగా పలికాను, కాని మనస్సులో మాత్రం విశ్వాసం బలంగానే ఉన్నది అని సమాధానం ఇచ్చారు. హుజూర్ (స) ఇలా తెలిపారు. ఒకవేళ మనస్సు విశ్వాసంపై సంతృప్తిగా ఉన్నచో అల్లాహ్ నీ బలహీనతలను క్షమించుగాకా!. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 195)

హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో చోటు చేసుకున్న కుట్రలు కుతంత్రాలను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఇలా తెలిపారు. " ఈ కుట్రలు కుతంత్రాలు హద్దులు మీరినప్పుడు, గవర్నరులపై ఫిర్యాదులుచేస్తూ వ్రాసిన లేఖలు అనుచరులు అందినప్పుడు అనుచరులందరు కలిసి హజ్రత్ ఉస్మాన్ రజితో ఇలా విన్నవించుకున్నారు. బయటి ప్రాంతాలలో ఏమి జరుగుతున్నదో మీకు సమాచారం ఉన్నదా?. అందుకు వారు రజి నాకు నివేదికల రూపంలో మాత్రం మంచి మరియు సు:ఖ శాంతులకు చెందిన సమాచారమే అందుతుంది అని సమాధానం ఇచ్చారు. అప్పుడు అనుచరులు మా వద్దకు ఇలాంటి విషయాలతో కూడిన లేఖలు వస్తున్నాయి, కావున వాస్తవాలను తెలుసుకోవడానికి కమిటీలను వేయండి అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఈ అంశంను గూర్చి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఏ విధముగా సత్యాన్వేషణ చేయాలని అని సలహాలను కోరినారు. ఆ తరువాత ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత ఉసామా బిన్ జైద్ రజిను బస్రా వైపు, ముహమ్మద్ బిన్ ముస్లింను కూఫా వైపు, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్‌ను సిరియా వైపు, అమ్మార్ బిన్ యాసిర్‌ను ఈజిప్ట్ వైపు పంపుచూ అక్కడి పరిస్థితులను గూర్చి అనగా నిజానికి గవర్నర్‌లు ప్రజలపై దౌర్జన్యం చేస్తున్నారా? లేదా?, వారి హక్కులను కాలరాస్తున్నారా? లేదా? వివరముగా తెలుసుకొని రమ్మని పంపారు. ఆ నలుగురినే కాకుండా మరి కొంత మందిని కూడ ఈ పని కోసం ఇతర ప్రాంతాలకు పంపించారు. తద్వారా అన్ని ప్రాంతాల వివరాలు సేకరించవచ్చునని భావించారు.

(తిబ్రి, సంపుటి 6, పుట 2943, ప్రచురణ బేరూత్)

వీరందరు వెళ్ళారు, పర్యవేక్షణలు జరిపారు. తిరిగి వచ్చి అన్ని ప్రాంతాలు సామరస్యముగా, ముసల్మానులు పూర్తి స్వతంత్రముగా జీవితాలను జీవిస్తున్నారు అని, వారి హక్కులను ఎవరు కూడ హరించి వేయడం లేదని, పాలకులు న్యాయబద్ధముగా, ధర్మబద్ధముగా పాలిస్తున్నారు అని నివేదికలను సమర్పించారు. కాని అమ్మార్ బిన్ యాసిర్ రజి ఆలస్యం చేశారు. వారికి చెందిన సమాచారం అందలేదు. ....... వారి నుండి సమాచారం రావడం ఎంత ఆలస్యమైనది అనగా మదీనా వారు అతనిని హత్యచేసి ఉండవచ్చునని భావించసాగారు. కాని వాస్తవమేమనగా, వారి అమాయకత్వం, అవగాహన రహిత స్వభావం వలన వారు అల్లరి మూకల ఎత్తుగడలలో చిక్కుకున్నారు. ఆ అల్లరి మూక అబ్దుల్లాహ్ బిన్ సబా యొక్క శిష్యులుగా చెప్పవచ్చును.

అబ్దుల్లాహ్ బిన్ సబా ఈజిప్ట్‌లోనే ఉన్నాడు. కావున ఒకవేళ నివేదికలన్ని దేశమంత శాంతి సామరస్యతలతో పాలన కొనసాగున్నదని ఇచ్చినచో ప్రజలను తమను వ్యతిరేకిస్తారు అని అతడు ముందుగానే గ్రహించాడు. పైగా ఈ బృందాలను అకస్మత్తుగా పంపించడం జరిగింది. ఎంత అకస్మత్తుగా అనగా ఇతర ప్రాంతాల వారికి ఈ సమాచారంను చేరవేయలేనంత అకస్మత్తుగా. కావున ఇతర ప్రాంతాలలో ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. కాని ఈజిప్ట్‌లో అతడే ఉన్నందున అతనికి ఈ పని చాలా సులువైనది. అమ్మార్ బిన్ యాసిర్ రజి ఈజిప్ట్‌కు చేరుకోగానే అతడు వారిని స్వాగతించాడు. ఆ సమయంలో ఈజిప్ట్ గవర్నర్‌గా అమర్ బిన్ ఆస్ రజి కొనసాగుచున్నారు. కావున వారిని గూర్చి చెడుగా మరియు వారి దౌర్జన్యాలను గూర్చి చెప్పడం ప్రారంభించాడు. కావున వారు అతని మాటల గారిడి నుండి తప్పించుకోలేక పోయారు. ఎలాంటి మాటలు మాట్లాడినాడనగా అవి వారిపై ప్రభావాన్ని చూపాయి. నిజానికి చాలా ఎక్కువగా మాట్లాడేవారు. ఒక సాదారణమైన పరిశీలన చేసి ఉండాలి. ఈజిప్ట్ గవర్నర్‌ను కూడ కలువలేదు. బహిరంగ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి బదులుగా ఆ కుట్రదారుల చేతిలో చిక్కిపోయారు. వారితో కలిసి ఆరోపణలు చేయడం ప్రారంభించారు.

అనుచరులలో ఎవరైన ఈ కుట్రదారుల పన్నాగంలో చిక్కుకున్న వారు ఉన్నచో అది కేవలం అమ్మార్ బిన్ యాసిర్ రజి ఒక్కరే. వీరు కాకుండా మరే అనుచరుడు కూడ వీరి చేతిలో చిక్కిపోలేదు. ఒకవేళ మరెవరి పేరు ఎక్కడైన ప్రస్తావించబడినా కూడ ఇతర కథనాలు వాటిని ఖండించి వేస్తున్నాయి. అమ్మార్ బిన్ యాసిర్ రజి ఆ కుట్ర దారుల కుట్రలకు బలి కావడానికి కూడ ఒక ప్రత్యేక కారణం గలదు. " వారిలో దాంబికత్వం ఉన్నందు వలన వారు అలా చేయలేదు. అందుకు మరొక కారణం గలదు. " ఆ కారణం ఏమిటనగా వారు ఈజిప్ట్‌కు చేరుకోవడంతోనే బాహ్యముగా మంచివారుగా అనుపించుకునే మరియు కల్లబొల్లి మాటలతో గారడి చేయునట్టి సామర్థ్యం గల ఒక బృందం వారిని కలిసింది. వారు ఎంతో పకట్బందిగా ఈజిప్ట్ గవర్నర్‌పై ఫిర్యాదులు చేయడం ప్రారంభించారు. అనుకోకుండా ఈజిప్ట్ గవర్నర్ గతంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తీవ్రముగా వ్యతిరేకించినాడు. కావున మక్కాను జయించిన తరువాత ఆ వ్యక్తి కానా ఖాబా పరదాల చాటున దాక్కున్న కూడ అతనిని హతమార్చుము అని హుజూర్ (స) ఆదేశించారు. కాని తరువాత హుజూర్ (స) వారిని క్షమించి వేశారు. కాని వారి ప్రారంభ వ్యతిరేకత కొంత మంది అనుచరుల మేదస్సులో నిలిచిపోయింది. ఆ ప్రభావం కూడ కనిపించేది. కావున అలాంటి వ్యక్తికి వ్యతిరేకముగా ఫిర్యాదులను విన్నందున అమ్మార్ రజి కూడ త్వరగా ప్రభావితులైనారు. వారిపై చేయబడిన ఆరోపణలను నిజముగా భావించసాగారు. స్వాభావిక స్థితికి గురై సబాయి బృందంలో అనగా అబ్దుల్లాహ్ బిన్ సబా యొక్క మిత్రులతో కలిసి ఆ గవర్నర్‌కు వ్యతిరేకముగా బలమైన ఫిర్యాదును చేశారు. "(ఇస్లాంమే ఇఖ్తిలాఫాత్ కా ఆఘాజ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 280–281, 283–284)

వారితో వీరు కూడ కలిసిపోయారు. కాని మరొక చోట ఈ విధముగా వ్రాసి ఉన్నది. సఫ్ఫైన్ యుద్ధ సమయంలో హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజి ప్రజలను ఉద్దేశించి ఇలా అన్నారు. అల్లాహ్ ప్రీతిని కోరుకునేవారు మరియు ధనము, సంతానం వైపు తిరిగి రాకుడదని భావించు వారు ఎక్కడున్నారు?. అప్పుడు వారి వద్దకు ఒక సమూహం వచ్చింది. హజ్రత్ అమ్మార్ రజి వారిని ఉద్దేశించి ఈ విధముగా అన్నారు. ఓ ప్రజలారా! మాతో పాటు మీరు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి రక్తపాతానికి ప్రతీకారం తీర్చుకోవాలని వాదించేవారి వైపు పదండి. హజ్రత్ ఉస్మాన్ రజి పీడించబడుతూ హత్య చేయబడ్డారని వారు భావించారు. అల్లాహ్ ప్రమాణం! వారు నిజానికి ఉస్మాన్ రజి రక్తానికి ప్రతీకారాన్ని ఆశించడం లేదు. నిజానికి వారు ప్రాపంచిక సుఖాలను అనుభవించాలని చూస్తున్నారు. ఇక్కడ వారికి ఆ అల్లరి మూకలు ఎంతటి అలజడలను సృష్టిస్తున్నారు అనే విషయం అర్థమైపోయింది. మరల ఇలా అన్నారు. ఇప్పుడు వారు దానిని అనగా ప్రపంచాన్ని ఇష్టపడుతున్నారు. ప్రపంచ సాధాన కోసం ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ వారు సత్యాన్ని అలవర్చుకున్నచో ఆ సత్యం వారికి మరియు వారి ప్రాపంచిక అంశాల మధ్యలో అడ్డుగా నిలుస్తుందని వారు తెలుసుకున్నారు. వారికి ఇస్లాంలో ఎలాంటి ప్రాధాన్యత లేదు. కేవలం పదవి దారులుగా నియమించబడడం కోసం అల్లరులను సృష్టిస్తున్నారు. వారు ప్రజలకు మన ఇమాం పీడించబడుతూ హత్యచేయబడ్డారు అని చెబుతూ వారిని మోసం చేస్తున్నారు. తద్వారా వీరు దౌర్జన్యపూరిత రాజులుగా కొనసాగాలని చూస్తున్నారు. ఈ ఎత్తుగడ వలన వారు అనుకున్న స్థాయికి చేరుకున్నారు కూడ. మీరు కూడ వారిని ఆ స్థితిలో చూస్తున్నారు. ఒకవేళ వీరు హజ్రత్ ఉస్మాన్ రజి రక్తానికి ప్రతీకారాన్ని తీర్చుకోవాలని పిలుపు నివ్వనిచో వీరి వెనకాల ఇద్దరు వ్యక్తులు కూడ నడిచేవారు కాదు.

మరల వారు రజి ఇలా అన్నారు. ఓ అల్లాహ్! ఒకవేళ నీవు మాకు గతంలో అనేకసార్లు సహాయాన్ని అందించినట్లుగా నేడు కూడ మాకు సహాయాన్ని అందించుము. ఒకవేళ నీవు వారికి వారి ఉద్దేశంలో విజయాన్ని కల్పించినచో ఈ కారణం చేత అనగా వారు నీ దాసులలో ఒక క్రొత్త విషయాలను సృష్టించినారు కనుకా నీవు ఒక భయంకరమైన శిక్షను సిద్ధము చేసి పెట్టుము. (తారీఖే తిబ్రీ, సంపుటి 3, పుట 98, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987)

ముహమ్మద్ బిన్ అమర్ మరియు ఇతరులు ఇలా ఉల్లేఖించారు. సఫ్ఫైన్ యుద్ధం రోజున భీకరమైన యుద్ధం జరుగుతుంది. ఇరుపక్షాల వారు అందరికి అందరు మృత్యువు ఒడిలోకి చేరుకునే పరిస్థితి సమీపించినది. ముఆవియా ఇలా అన్నాడు. ఈ రోజు అరబ్‌లు అంతమయ్యేరోజు. కాని ఒకవేళ ఆ బానిస అనగా అమ్మార్ బిన్ యాసిర్‌ను బలహీనం చేసినచో అలా జరుగదు. అనగా హజ్రత్ అమ్మార్ ను అమరుడిని చేయాలి. మూడు రోజులు రాత్రింభవళ్ళు భీకర యుద్ధం జరిగింది. మూడవ రోజున హజ్రత్ అమ్మార్ రజి హాషిం బిన్ ఉత్బాబిన్ అబీ వఖాస్‌తో ఇలా అన్నారు. మీలో ఎవరి వద్ద పతాకం ఉంటుందో మీరు నన్ను కూడ మీతో పాటు తీసుకవెళ్ళండి. మా తల్లిదండ్రులు అంకితం అవుదురు గాకా!. హాషిం ఇలా అన్నాడు. ఓ అమ్మార్! మీపై దేవుడు కరుణించుగాకా!. మీరు ఎలాంటి వారు అనగా యుద్ధమే మిమ్ములను తెలికగా, పనికి రానివారిగా చూస్తుంది. నేను పతాకమును ఎందుకు తీసుకవెళ్ళుచున్నాను అనగా దాని ద్వారా నేను నా లక్ష్యాన్ని చేరుకోవాలని చూస్తున్నాను. ఒకవేళ నేను బలహీనతను చూపించినా కూడ నేను మరణం నుండి కాపాడుకోలేను. అయినా కూడ వారు వారితోనే ఉన్నారు. చివరికి వారు కూడ ప్రయాణమైనారు. తనతో పాటు స్వారి చేయించారు. హజ్రత్ అమ్మార్ రజి తన సైన్యంలో నిలబడి యున్నారు. జుల్ కలాఅ తన సైన్యంతో వారిని ఎదుర్కొనుటకు నిలబడి యున్నాడు. వారు ఇరువురు పరస్పరం యుద్ధం చేసుకున్నారు. అదే విధముగా చనిపోయారు. ఇరు పక్షాల సైన్యం నాశనమైపోయింది.

హజ్రత్ అమ్మార్ రజిపై హవ్విస్సక్‌సక్కి మరియు అబూ ఘాదియ ముజనీలు దాడులు చేశారు. ఆ ఇరువురే వారిని అమరుడిని చేశారు.

అబూల్ ఘాడియా ను అడిగితెలుసుకోవడం జరిగింది. వారిని ఏ విధముగా హత్య చేశారు? అని. అందుకు అతడు ఇలా సమాధానం ఇచ్చాడు. వారు తమ సైన్యంతో మా సమీపంనకు వచ్చినప్పుడు మేము కూడ వారికి సమీపంనకు చేరుకున్నాము. అప్పుడు వారు ఎవరైన పోటిపడువారు ఉన్నారా? అని పిలిచారు. యమన్‌లో సకాసక్ అనే ఒక తెగ ఉన్నది. వారిలో నుండి ఒక వ్యక్తి ముందుకు వచ్చాడు. ఇరువురు ఒకరిపై మరొకరు ఖడ్గాలతో దాడు చేసుకున్నారు. హజ్రత్ అమ్మార్ రజి సక్‌సకీని హతమార్చినారు. ఆ తరువాత మరల ఇంకా ఎవరైనా ఉన్నారా? అని అడిగారు. యమన్‌లో హుమైరహ్ అనే ఒక తెగ ఉన్నది. ఆ తెగ వారిలో నుండి ఒక వ్యక్తి పోటిపడుటకు ముందుకు వచ్చాడు. ఇరువురు పరస్పరం ఖడ్గాలతో దాడులు చేసుకున్నారు. హజ్రత్ అమ్మార్ రజి హుమైరాను కూడ హతమార్చినారు. హుమైర వారిని గాయపరిచాడు. ఆ తరువాత మరల ఇంకా ఎవరైనా తలపడుటకు ఉన్నారా? అని పిలిచారు. నేను వారిముందుకు వచ్చాను. అనగా ఈ బానిస. మేము ఇరువురము పరస్పరం ఖడ్గాలతో యుద్ధం చేసుకున్నాము. వారి చేయి పట్టుతప్పుచున్నది. నేను వారిపై బలంగా దాడి చేశాను. ఫలితముగా వారు పడిపోయారు. ఆ తరువాత నేను వారిపై ఖడ్గంతో బలంగా దాడి చేశాను. ఫలితముగా వారు చల్లబడిపోయారు. కథకుడు ఇలా తెలిపాడు. హజ్రత్ అమ్మార్ రజి అమరుడైన సమయంలో హజ్రత్ అలీ రజి ఇలా అన్నారు. ముసల్మానులలో ఎవరికైతే హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ వీరమరణం అసాధారణమైనదిగా కనిపించదో, ఎవరికైతే బాధ కలుగదో వారందరు మార్గదర్శకం పొందనివారు.

ఇస్లాంను స్వీకరించిన రోజున అమ్మార్‌ను అల్లాహ్ తాలా కరుణించుగాకా!. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నలుగురి అనుచరులను గూర్చి ప్రస్తావించినచో వీరు నలుగవ అనుచరులు అయ్యేవారు, ఐదుగురు అనుచరులను గూర్చి ప్రస్తావించినచో వీరు ఐదవ అనుచరులు అయ్యేవారు. కావున అల్లాహ్ అమ్మార్‌ను కరుణించుగాకా!.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రారంభకాలపు అనుచరులు వీరు. అమ్మార్‌కు అనేక సందర్భాలలో స్వర్గప్రాప్తి లభిస్తుంది అని చెప్పబడింది. ఇందులో ఏ ఒక్కరికి కూడ అనుమానం లేదు. కావున అమ్మార్ స్వర్గం శుభప్రదం

అవును గాకా!. వారిని గూర్చి అమ్మార్ సత్యంతో, సత్యం అమ్మార్‌తో నిలుస్తుందని కూడ చెప్పుకోవడం జరిగింది. అమ్మార్ ఎక్కడికి వెళ్ళిన కూడ సత్యంతో వెళ్ళుతారు. అమ్మార్‌ను హతమార్చిన వ్యక్తి నరకానికి వెళ్ళుతాడు. (అత్తబ్బాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 197-198, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

సయీద్ బిన్ అబ్దుర్రహ్మాన్ తమ తండ్రితో ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తి హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి వద్దకు వచ్చాడు. ఆపై నేను అపవిత్రముగా ఉన్నాను. నాకు ఎక్కడ నీళ్ళు దొరకలేదు అని విన్నవించుకున్నాడు. అందుకు హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజి హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజితో ఇలా అన్నారు. మీకు గుర్తుకులేదా?. మనము అనగా నేను మరియు మీరు ఒక ప్రయాణంలో ఉన్నాము. మీరునమాజ్ చదవలేదు. నేను మట్టిలో జంతువు పొర్లినట్లు పొర్లి నమాజ్ చేసుకున్నాను. నీళ్ళు దొరకక పోవడం వలన తయమ్మీమ్ చేసుకున్నారు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ఆ విషయాన్ని ప్రస్తావించాను. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు మీరు కేవలం ఇలా చేసినచో సరిపోయేది కదా! అని తెల్పి హుజూర్ (స) తమ చేతులను మట్టిలో కొట్టి, ఆపై ఆ చేతులను ఊదుకొని, తమ ముఖానికి మరియు రెండు చేతులను రాసుకున్నారు.

(సహీ బుఖారి, కితాబుల్ తయమ్మిమ్, బాబ్ తయ్యమ్మిమ్ హల్ యన్‌ఫఖు ఫీహా, హదీస్ సంఖ్య 338)

అబూవాయిల్ ఇలా తెలిపారు. హజ్రత్ అమ్మార్ రజి మాకు ఖుత్బా ఇచ్చారు. సంక్షిప్తముగా ఇచ్చారు. కాని అర్థవంతమైన పదాలలో ఇచ్చారు. వారు మెంబర్‌పై నుండి క్రిందికి దిగి వచ్చినప్పుడు మేము వారితో ఇలా అన్నాము. ఓ అబూ యఖ్జాన్! మీరు చాలా అర్థవంతమైన వాక్యములను పలికారు. కాని సంక్షిప్తముగా ఇచ్చారు. మీరు ఎక్కువ సమయం ఖుత్బాను ఎందుకు ఇవ్వలేదు?. అందుకు వారు ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. మానవుడు ఎక్కువ సమయం నమాజ్ సలుపవలెను. సంక్షిప్తముగాఖుత్బా ఇవ్వవలెను. ఇది వివేకవంతుని చిహ్నం. కావున నమాజ్‌ను ఎక్కువసమయం చదువుము, ఖుత్బాను సంక్షిప్తముగా ఇవ్వుము. నిశ్చయముగా కొందరి ప్రసంగాలు మంత్రముగ్ధులను చేస్తాయి. (సహీ ముస్లిం, కితాబుల్ జుమఅ, బాబ్ తఖీఫీఫ్ స్సలాతు వల్ ఖుతబబతు, హదీస్ సంఖ్య 2009)

హస్సాన్ బిన్ బిలాల్ ఇలా ఉల్లేఖించారు. నేను అమ్మార్ బిన్ యాసిర్ రజియల్లాహ్‌ను చూశాను. వారు వజూ చేసుకున్నారు. తమ గడ్డాన్ని తడి చేతులతో దువ్వుకున్నారు. అనగా వ్రేళ్ళతో గడ్డాన్ని శుభ్రం చేసుకున్నారు. కథకుడు మరల ఇలా తెలిపాడు. నేను వారితో మీరు మీ గడ్డాన్ని తడి చేతులతో శుభ్రం చేసుకుంటున్నారా? అని అడిగాను. అందుకు వారు నేను గడ్డాన్ని తడి చేతులతో ఎందుకు శుభ్రం చేసుకోకూడదు? రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ గడ్డాన్ని తడి చేతితో ఇలా శుభ్రం చేసుకోవడాన్ని నేను చూశాను కదా! అని అన్నారు.

(జామిఅ తిర్మిజి, అబువాబుత్తహారతు, హదీస్ సంఖ్య 29)

అమర్ బిన్ ఘాలిబ్ ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తి అమ్మార్ బిన్ యాసిర్ రజియల్లాహు అన్‌హు ముందు హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా గారి పొరపాటును గూర్చి ప్రస్తావించగా అందుకు వారు అతనిని దూరం వెళ్ళు, దుష్టుడా!, దుర్మార్గుడా! అని అన్నారు. నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియమైన సతీమణిని బాధించాలని చూస్తున్నావా? వెళ్ళుము అని అన్నారు. (జామిఅ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్ అన్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హదీస్ సంఖ్య 3888)

ఇవి కొందరి ప్రస్తావనలు. మిగిలిన వారి ప్రస్తావనలు ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించెదను.

ఒక బాధకరమైన వార్త అందినది. బుకీనాఫాసూలో మనకు చెందిన 9 మంది అహ్మదీయులు అమరులైనారు. చాలా బాధకరమైన విషయం. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. చాలా క్రూరముగా వారిని అమరులను చేశారు. కాని వారి ఈవిశ్వాస పరీక్షలో వారు అచంచల దృఢమైన విశ్వాసాన్ని చూపించారు. గ్రుడ్డిగా ఒక్కసారిగా అందరిపై ఫైరింగ్ చేయలేదు. ఒక్కొక్కరిని పిలిచి కాల్చి చంపారు. కాని ఆ ఘటనకు చెందిన పూర్తి వివరాలు రావలసి యున్నది. కొన్ని వివరాలు వచ్చాయి. కావున వచ్చే జుమా రోజున పూర్తి వివరాలతో ప్రస్తావించుతాను. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!. వారి స్థాయిని అంతస్థులను పెంచుగాకా!. దుఆలు కూడ చేయండి. అక్కడి పరిస్థితులు ఇంకా బాగుపడలేదు. అక్కడికి వచ్చిన ఉగ్రమూకలు మస్జిద్‌ను తెరిచినచో మరల వస్తాము, దాడులు చేస్తాము అని హెచ్చరించిపోయారని కూడ తెలిసింది. అల్లాహ్ తాలా అక్కడి అహ్మదీయులను అన్ని రకాల ఇబ్బందుల నుండి కాపాడుగాకా!. మొత్తానికి పూర్తి వివరాలనుఇన్షా అల్లాహ్ తాలా వచ్చేవారము ప్రస్తావించుతాను.

---

(12వ పేజీ తరువాత)


ఈ ఉపశాఖ అహ్మదీ ఖలీఫాల మార్గదర్శకం, నాయకత్వం, ప్రోత్సాహం, దుఆల వలన ప్రగతి చెందుతుంది.

హజ్రత్ సయ్యదహ్ మహ్‌మూదహ్ బేగం హజ్రత్ నాసిర్ (మూడవ ఖలీఫా) గారి తల్లి ఈ సంఘమునకు 1922వ సం॥ నుండి 1958వ సం॥ వరకు అనగా 36 సంవత్సరములు అధ్యక్షురాలిగా వుండడం ఈ సంఘ సత్కారము. ప్రథమ కార్యదర్శిగా హజ్రత్ సయ్యదహ్ అమతుల్ హై ఎన్నుకోబడిరి. వారు ఆదర్శవంతమైన సేవలందిస్తు 1924వ సం॥లో మృతి చెందిరి. వారి తర్వాత హజ్రత్ మర్యమ్ సిద్ధీఖ అనగా ఛోటీ ఆపా గారు 17 సం॥లు ఈ పదవిపై సేవలందించిరి. 1958వ సం॥లో హజ్రత్ సయ్యదహ్ మహ్‌మూదహ్ బేగం గారు మృతి చెందగా వీరిని అధ్యక్షురాలిగా ఎన్నుకోబడెను. వీరు తుది శ్వాస వరకు అనగా 1997 వరకు అసాధారణ విశిష్టతలు, ప్రతిభతో సదర్ లజ్నగా విధులు నిర్వహించిరి. దేశ విభజన తర్వాత 1953వ సం॥ నుండి హజ్రత్ సయ్యద అమతుల్ ఖుద్దూస్ సతీమణి కీ॥ శే॥ హజ్రత్ సాహిబ్జాదహ్ మిర్జా వసీమ్ అహ్మద్ గారు లజ్న ఇమాయిల్లాహ్ భారత్‌కు అధ్యక్షురాలిగా ఎన్నికైరి. 1953వ సం॥ నుండి 1999వ సం॥ వరకు అనగా 46 సంవత్సరములు వీరు లజ్న ఇమాయిల్లాహ్ భారత్‌కు అధ్యక్షురాలిగా నిస్వార్థ సేవలందించిరి. ఆరంభములో ఈ గౌరవనీయ మహిళల ద్వారా ఈ అద్భుత ఉపశాఖ ఏర్పడినందున వారిపై మాకు గర్వము గలదు. ఇస్లాం ఈ మొక్క ఎల్లప్పుడు సశ్యశ్యామలముగా కలకలలాడాలని ఈ గౌరవనీయ మహిళలు ప్రతికూల పరిస్థితులలో రాత్రింబవళు శ్రమించి ఈ ఉపశాఖను ముందుకు నడిపించారు. మేము ఈ గౌరవనీయ స్త్రీలకు ధన్యవాదాలు తెలుపు కొంటున్నాము.

గౌవరనీయ మహిళలారా!

నేటికి సరిగ్గా వంద సంవత్సరముల క్రితం ఈ శుభ శాఖకు పునాదులు పడెను. నేడు మనము దీని క్రొత్త శతాబ్దములో ప్రవేశిస్తున్నాము. ఈ క్రొత్త శతాబ్దములో అడుగిడుట మనందరికి శుభదాయకమ గుగాక! ఈ చరిత్రాత్మక సమయమును మనము కంళ్లారా వీక్షించుట మన అదృష్టము. మనము మనపై మోపబడిన బాధ్యతలను నెరవేర్చినప్పుడు ఈ సత్కారము సాకారమగును. మనము మన బాధ్యతలను ఉత్తమ రీతిలో నెరవేర్చినామా లేదా, మనము మనతో పాటు భావితరాలను చక్కగా తీర్చిదిద్దు కర్తవ్యములను చెల్లించామా అని గమనించవలెను. నిశ్చయముగా చాలా లోపాలున్నాయి. ఇంకా మనము పూరించాల్సిన చాలా లోటుపాట్లు వున్నాయి. ఆధ్యాత్మిక సంస్కరణ కొరకు మనము కృషి చేస్తుండవలెను. మనము మనతో పాటు మన పిల్లల ప్రవర్తనలను ప్రామాణికంగా ఆదర్శవంతగా చేసుకోవలెను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలో చూడదలచిన విధంగా మనలో పవిత్ర మార్పులు చేసుకోవలెను. ధార్మికతకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిస్తు అహ్మదియ్య సంఘ స్థాపన ఉద్దేశమును దృష్టియందుంచుకొని తమ జీవితమును చక్కదిద్దుకొనుట మనలోని ప్రతి ఒక్కరి కర్తవ్యము. ఇప్పుడు సంక్షిప్తంగా కొన్ని బాధ్యతల వైపు సూచించెదను. అల్లాహ్ తఆలా ప్రేమ, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానము, పవిత్ర ఖుర్‌ఆన్ గొప్పతనము, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశము, వర్తమాన ఇమామ్ విధేయత స్ఫూర్తిని





మనము మన పిల్లల్లో కల్పించవలసిన అవసరమున్నది.

గౌ॥ సోదరీమణులారా!

సమస్యలన్నిటికి ఏకైక పరిష్కారమున్నది. అదేమనగా మనము స్వయంగా దేవునివారమైనచో మన తరాలు కూడ దేవునిపరమైపోవును.

గౌ॥ మహిళా ప్రేక్షకులారా!

మనము అహ్మదీ మహిళలమని మనము ఎల్లప్పుడు గుర్తు పెట్టుకోవలెను. అల్లాహ్ తఆలా మనలను చాలా గొప్ప ఉద్దేశముల కొరకు పుట్టించెను. మనము మన పుట్టుక ఉద్దేశమును అర్థము చేసుకున్నప్పుడే మనము మన బాధ్యతలను ఉత్తమ రీతిలో చెల్లించగలము. దేవుణ్ణి గుర్తించుటయే మన జీవిత అసలు ఉద్దేశము. అల్లాహ్ తఆలా పట్ల సంపూర్ణ నమ్మకము, విశ్వాసము కలిగి వుండవలెను. అతనిని ప్రార్థిస్తు అతను చెప్పిన ఆదేశములను పాటించవలెను. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు ఉపదేశించెను.

اَللّٰہُ لَاۤ اِلٰہَ اِلَّا ہُوَ ؕ وَعَلَی اللّٰہِ فَلۡیَتَوَکَّلِ الۡمُؤۡمِنُوۡنَ ⑭ (అత్తఘాబున్:14)

అనగా అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్య దైవము లేదు. విశ్వాసులు అల్లాహ్‌నే నమ్మవలయును.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా మనము అంగీకరించాలని, ఏ అంగీకారముతో మోక్షము ముడిపడి వున్నదో మనతో ఆశిస్తున్న నిజమైన దైవ ఏకత్వము అల్లాహ్ తఆలా తన ఉనికిపరంగా ప్రతి వస్తువు నుండి విగ్రహము కావచ్చు, మానవుడు కావచ్చు, సూర్యుడు కావచ్చు, చంద్రుడు కావచ్చు లేదా తన మనస్సు లేదా తన ఆలోచన, కుట్ర, మోసము కావచ్చును పవిత్రుడని భావించవలెను. అల్లాహ్‌కు పోటీగా మరెవరిని అధికారిగా నిర్ణయించకూడదు, ఎవరిని ఆహారము నొసంగునిగా భావించకూడదు. గౌరవమిచ్చు, అవమానపర్చు వానిగా మరెవరిని ఊహించకూడదు, ఎవరిని సహాయకునిగా, ధృవీకరించు వాని గా నిర్ణయించకూడదు. రెండవ విషయమేమనగా తన ప్రేమను అతనికి మాత్రమే ప్రత్యేకం చేయుట, తన ప్రార్థనను అతనికి మాత్రమే అంకితం చేయుట, తన వినయము అతనికి మాత్రమే కేటాయించుట,తన ఆశలు అతనికి సమర్పించుట, తన భయమును సైతం అతనికి పరిమితం చేయుట" (సిరాజుద్దీన్ ఈసాయి కె చార్ సవాలౌc కా జవాబ్)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"మనమందరము ఏ ప్రామాణానికి చేరాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశిస్తున్నారో వాటిలో అన్నిటికంటే ముఖ్యమైనది అల్లాహ్‌పై నమ్మకము, ప్రతి విషయములో అతనిపై విశ్వాసము కలిగి వుండవలెను. అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవము లేదని మీ మనసు నిండినప్పుడు, ప్రతి సమస్యలో అతని ముందే మోకరిల్లవలెను, ప్రతి అవసరము కొరకు అతని ఆస్థానములో హాజరు కావలెను, అవసరము లేకున్నను అతనినే ఆరాధించవలెను, అతని ఆదేశముల మేరకు నడుచుకోవలెను, అతనినే యాచించవలెను, అతనినే నమ్మవలెను, అప్పుడు ఇటువంటి స్త్రీలు సఫలమైతారనే నమ్మకము అల్లాహ్ తఆలా ఇచ్చెను. దీనికి అహ్మదియ్య భావి తరాలు పుణ్యములలో ముందంజ వేస్తారని, తమ అల్లాహ్‌ను విశ్వాసిస్తారని, అల్లాహ్, అతని ప్రవక్త ఆదేశించిన విషయములను పాటిస్తారని కూడ నమ్మకము కలిగించెను. "

(ప్రసంగము జల్స సాలానా ఖాదియాన్ 2005)

తల్లులకు సూచనలిస్తు హుజూర్ ఇట్లనిరి.

"తమ చిన్న చిన్న పిల్లలలో దైవ చింతన స్ఫూర్తి కలిగించుటకు అనుక్షణం కృషి చేయాలని నేను అహ్మదీ తల్లులకు ప్రత్యేకంగా సూచిస్తున్నాను.....వైభవోపేతుడైన దేవుని ప్రేమ వారి హృదయాలలో నాటుకుపోవాలని ప్రయత్నించవలెను."(సందేశము: వార్షిక ఇజ్తిమా లజ్న ఇమాఇల్లాహ్, నాసిరాతుల్ అహ్మదియ్య భారత్ 2007)

వర్తమాన ఖలీఫాతో స్వంతంగా అనుబంధము కలిగించుకొనుట మన కర్తవ్యము. మనము మనలో మన సంతానములో వర్తమాన ఖలీఫా గొప్పతనమును పుట్టించవలెను. ఖిలాఫత్ ఆస్థానము నుండి వెలువడిన ప్రతి ఆదేశము, ఉపదేశమును తమకు మార్గదర్శకంగా చేసుకోవలెను. ఉత్తర ప్రత్యుత్తరము ద్వారా వర్తమాన ఖలీఫాతో స్వంత అనుబంధము ఏర్పరచుకోవలెను. అల్లాహుమ్మ అయ్యిద్ ఇమామనా అనే ప్రార్థనను మనము తరచుగా చదవవలెను. ఖిలాఫత్ శుభములు, స్థాయి గురించి పిల్లల ముందు ఎల్లప్పుడు చర్చిస్తుండవలెను.

ఈ బాధ్యత వైపు మన దృష్టి సారిస్తు హుజూర్ ఇట్లనిరి.

"మీకు అహ్మదియ్య ఖిలాఫత్‌తో సంబంధము, అభిమానముతో కూడిన బంధుత్వము తాత్కాలికం, కొంత సమయం కొరకు కాక శాశ్వతంగా వుండవలెను. ఎల్లప్పుడు కొనసాగవలెను. తమ భావితరాలలో కొనసాగించవలెను. మీకు అల్లాహ్‌తో వున్నటువంటి ఈ సంబంధము వలన మీ చేతులలో పెరుగుతున్న తల్లులు, మీ చేతులలో పెరుగుతున్న భావి తండ్రులు అహ్మదియ్య జమాఅత్‌కు ఎల్లప్పుడు లభిస్తుండవలెను. అహ్మదియ్య జమాఅత్, ఖిలాఫత్ కొరకు తమ ప్రాణాలను అర్పించుటకు సిద్ధముగా వుండే పిల్లలు వారి చేతులలో శిక్షణ పొందవలెను." (జల్స సాలానా యు.కె. 2005)

అనంతరం అల్లాహ్ తఆలా మనకు అందించిన గొప్ప వరము ఎమ్.టి.ఏ. ఇది మనందరిని ఖిలాఫత్‌తో ముడిపడి వుండేటట్లు చేయుటకు అద్భుత మార్గము. హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అలాగే ఎం.టి.ఏ ను సద్వినియోగం చేసుకొనుట కూడ చాలా అవసరం దీనిని అల్లాహ్ తఆలా మనకు ప్రసాదించెను. ఖిలాఫత్‌తో అనుబంధము, జమాఅత్‌లో ఐక్యతను ఏర్పరచుటకు ఇదొక గొప్ప మార్గము." (సందేశము: వార్షిక ఇజ్తిమా లజ్న ఇమాఇల్లాహ్ నాసిరాతుల్ అహ్మదియ్య భారత్ 2018)

తల్లులకు సూచనలిస్తూ హుజూర్ ఇట్లనిరి.

"ప్రతి అహ్మదీ కుటుంబము తప్పకుండ కుటుంబ సభ్యులందరు కలిసి ప్రతి వారం ఎం.టి.ఏలో తప్పక ఖుత్బా వినుటకు ప్రణాళికలు రచించుకోవలెను. ఇంతేకాక కనీసము ఒక గంట ప్రతి రోజు ఎం.టి.ఏలో ఇతర కార్యక్రమాలను వీక్షించండి. ఇలాగే అల్లాహ్ తఆలా మనకు ఆధ్యాత్మిక, విద్య పరమైన వెబ్‌సైట్ కూడ ప్రసాదించెను. దానితో కూడ లబ్ధి పొందవలెను. తద్వార తమ ధార్మిక విద్యను విశాలం చేసుకొనుటకు ప్రయత్నించండి. ఏ కుటుంబములలో దీనిని ఆచరిస్తున్నారో అక్కడ అల్లాహ్ తఆలా కృపానుసారము పిల్లలు, పెద్దలు అందరు ధర్మము నేర్చుకుంటున్నారు. కావున మీరు ఇప్పటి నుండే ఈ విషయములో మీలో అలసత్వము ప్రదర్శిస్తున్న వారు తమ అలసత్వమును దూరము చేసుకొండి. ఈ మార్గములను అనుసరించడంతో శైతాన్ నుండి దూరమగుదురు ఇన్షాఅల్లాహ్."

(సందేశము: వార్షిక ఇజ్తిమా లజ్న ఇమాఇల్లాహ్ నాసిరాతుల్ అహ్మదియ్య భారత్ 2018)

తల్లులకు వారి బాధ్యతల వైపు దృష్టి సారిస్తు హుజూర్ ఇట్లనిరి.

"జమాఅత్ శుభముతో ఒక వ్యవస్థ అనుగ్రహముతో మనకు జమాఅత్, ఉప శాఖల వ్యవస్థ అందుబాటులో ఉండడం జమాఅత్‌పై అల్లాహ్ తఆలా గొప్ప ఉపకారము. శిక్షణ తరగతులు గలవు, ఇజ్తిమాలు గలవు, జల్సాలు మొదలగునవి వున్నవి. తద్వార జమాఅత్ పిల్లల శిక్షణకు ఏర్పాట్లు అగుతున్నవి......కావున చెడు సమాజం నుండి రక్షించుటకు పిల్లలను జమాఅత్ వ్యవస్థతో అనుబంధించుట ముఖ్యము."

(జల్సా సాలాన ఇంగ్లాండ్ 2003)

ప్రాపంచిక విద్య పొందుటకు తల్లిదండ్రులు చింతుస్తున్నట్లే ధార్మిక విద్య కొరకు కూడ చింతించ వలెను. ఈ విషయము వైపు మన బాధ్యతలను గుర్తు చేస్తు హుజూర్ ఇట్లనిరి.

"తమ పిల్లల ధార్మిక శిక్షణ పట్ల ఎలాంటి చింతనలేని తల్లిదండ్రులు చాలా మందే ఉన్నారు. ఇది కూడ వారు చెల్లించాల్సిన ఒక ముఖ్యమైన బాధ్యత అని వారు ఆలోచించనే ఆలోచించరు. ఈ బాధ్యతను నేరవేర్చని ఎడల పిల్లలు ప్రాపంచిక ప్రభావములో కొట్టుకుపోయి ధర్మము నుండి దూరమగుదురు...... ప్రపంచమును ఎదురించుటకు ప్రాపంచిక విద్యను పొందుట కూడ అవసరమే ఇందులో ఉన్నత స్థాయిని పొందవలెనుటలో ఎలాంటి సందేహము లేదు."

విద్యా మైదానములో ఉత్తమ ప్రదర్శన కనబర్చినవారికి అవార్డులు బహుకరించడం గురించి హుజూర్ ఇట్లనిరి.

"బాలికలు కూడ ప్రాపంచిక విద్యలను పొందుటలో ఉన్నత స్థాయికి చేరవలెనని ఇవి బహుకరించ బడుతాయి. కాని ఇది మన జీవిత తుది లక్ష్యము కాదు. నాతో అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. "నిన్ను విశ్వసించువారు విద్య, విజ్ఞానములో ఉత్తమ స్థాయికి చేరుదురు." ఇందులో ధార్మిక, ప్రాపంచిక విద్యలు రెండూ వున్నాయి. మనము ధర్మమును వీడి కేవలం ప్రాపంచికము వెనుక పరుగెత్తినచో ధర్మమును కోల్పోవుదుము. (తదుపరి సంచికలో చదువుము)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 23 MAR 2023 Issue No. 12.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## లజ్న ఇమాయిల్లాహ్ (మహిళల) క్రొత్త శతాబ్ది ఆరంభము - మన బాధ్యతలు

గౌరవనీయులైన సభాధ్యక్షురాలు మరియు సోదరీమణులారా!

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు నుడివెను.

كُنْتُمْ خَيْرَ أُمَّةٍ أُخْرِجَتْ لِلنَّاسِ (ఆలె ఇమ్రాన్:111)

అనగా మానవ జాతి హితము కొరకు ఉద్దరింపబడిన ఉత్తమ వర్గము మీరు.

ప్రపంచ సంస్కరణ కొరకు అల్లాహ్ తఆలా సందేశహరులు, ఉత్తరాధికారులను పంపుట ఆది నుండి అల్లాహ్ ఆచారము. హ్రజత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన ప్పుడు మహిళల స్థితి చాలా దారుణంగా వుండెను. స్త్రీకి ఇంట్లోనే కాదు మొత్తం సమాజములో ఎలాంటి గౌరవ, మర్యాదలు లేకుండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్త్రీ గౌరవమును స్థాపించి, ఒక ఉత్తమ స్థానము అందించిరి. కాని ఇస్లాం క్షీణించడంతో మరల స్త్రీ హక్కుల ఉల్లంఘన జరిగెను. మహిళలు పూర్తిగా మూర్ఖత్వములో కూరుకుపోయినవి. తావీజులు, మంత్ర తంత్రములు, ఊదుట, అల్లాహ్‌కు భాగస్వాములను చేర్చుట, అన్యారాధన వంటి వివిధ దురాచారములలో స్త్రీలు చిక్కుకున్నారు. ధర్మరహిత సమాజ ప్రభావములో పడిపోయిరి.

ఇటువంటి తరుణంలో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్త్రీల హక్కులను రక్షించిరి. స్త్రీలతో మంచిగా వ్యవహరించవలెనని పురుషులకు హితబోధ చేసిరి. వారి గౌరవ మర్యాదల పట్ల చైతన్య పరచిరి. విద్యను స్త్రీల కొరకు కూడ అనివార్యం చేసిరి. వారిట్లు ప్రబోధించిరి.

"ప్రపంచ మనుగడ, మానవజాతి కొనసాగింపునకు పురుషునితో పాటు స్త్రీ తప్పనిసరి. కాని ఇందుకు ఆమె సైతం విద్య, విజ్ఞానముతో అలంకరించుకోవలెను."

వారు (అ) పరమపదించిన తర్వాత వారి మొదటి ఉత్తరాధికారి హ్రజత్ మౌలానా హకీమ్ నూరుద్దీన్ (రజి) ఇదే కర్తవ్యమును కొనసాగించిరి. వారు పురుషులకే కాక స్త్రీలకు కూడ పవిత్ర ఖుర్ఆన్ బోధించేవారు. ధర్మమును నేర్చుకోవాలని, తమ బాధ్యతలను గమనించవలెనని వారు సూచించే వారు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదేశముతో స్త్రీల శిక్షణ, సంస్కరణ లక్ష్యముగా ఏర్పడిన మద్రసతుల్ బనాత్ (బాలికల పాఠశాల) వారి హయాంలో 1909వ సం॥లో అధికారికంగా ఒక పాఠశాల రూపం దాల్చెను. 1912వ సం॥లో గౌ॥ యాకూబ్ అలీ ఇర్ఫానీ (రజి) గారు అహ్మదీ మహిళల తెలివి తేటలు, శిక్షణ, అభ్యాసం కొరకు ఒక పత్రిక "అహ్మదీ ఖాతూన్" పేరున ప్రారంభించిరి. అది అహ్మదీ స్త్రీల శిక్షణ, అభ్యాసం కొరకు కీలక పాత్ర పోషించెను. 1914వ సం॥లో హ్రజత్ ఫజ్లె ఉమర్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) ఖిలాఫత్ కాలము ప్రారంభమైనది. స్త్రీల విద్యా అవసరం, శిక్షణ, సంస్కరణ లోటును వారు కూడ చాలా గట్టిగా భావించిరి. స్త్రీల ప్రతిభ, సామర్థ్యములను చైతన్య పరచుటకు, గొప్ప బాధ్యతలను నెరవేర్చుటకు వారిని సంసిద్ధులుగా వారు (రజి) చేయదలచిరి. స్త్రీలు సైతం ధార్మిక విద్యావంతురాళ్ళు, స్త్రీలకు మార్గదర్శకురాళ్లుగా కావాలని, ఇదే విధంగా తమతో పాటు తమ సంతానమును ఉత్తమ రీతిలో తీర్చిదిద్దువారు, ధార్మిక, ప్రాపంచిక బాధ్యతలను పూర్తిగా చెల్లించువారు కావలెనని వారి హృదయములో చాలా వ్యాకులత వుండేది. ఈ విషయమును వారు తమ ప్రసంగములు, వ్యాసములు, ఖుత్బాలలో తెలిపారు. వారు (రజి) తమ ఒక వ్యాసములో ఇట్లనిరి.

"ఇప్పుడు ముస్లిముల పరిస్థితి ఎందుకు దిగజారిపోయింది. వారు రోజు రోజుకెందుకు ఇస్లాంను వీడుతున్నారు. దీని కారణమేమనగా వారు బాల్యములో వున్నప్పుడు తల్లులు వారికి ధార్మిక బోధన అందించలేదు. పాఠశాలకు వెళ్లినప్పుడు నాస్తిక మాటలు వారి చెవులలో పడ్డాయి. ఇటువంటి పరిస్థితిలో వారి హృదయములలో ధార్మిక స్వాభిమానము ఎలా కలుగుతుంది? ఇస్లాంకు ఎలా సహకరించగలరు. ...మహిళల తప్పులపై వారిని కొట్టుటకు పురుషులు సన్నద్ధమైతారు. కాని వారి సంస్కరణకు ఎలాంటి చింతన వారికి కలుగదు. వాస్తవానికి వారి సంస్కరణ బాధ్యత పురుషులపై గలదు. ఇప్పుడు స్త్రీల క్షీణ స్థితి, నవతరాలు ధర్మము నుండి దూరముండుటకు వీరే బాధ్యులు."

(అల్‌ఫజ్ల్ 19 జూన్ 19013 పుట 11)

ఇదే మనోభావాల దృష్ట్యా వారు లజ్న ఇమాయిల్లాహ్ ఉపశాఖను ప్రారంభించారు. వారి ద్వితీయ సతీమణి హ్రజత్ అమతుల్ హై గారు మహిళల కొరకు విడిగా ఒక శాఖను ఏర్పాటు చేయాలని హుజూర్ (రజి)తో మనవి చేసిరి. కావున 25 డిసంబర్ 1922వ తేదీన లజ్న ఇమాయిల్లాహ్ ను స్థాపించారు. ఆ సందర్భమున హుజూర్ (రజి) ఇట్లు ఉపదేశించిరి.

"ఇస్లాం శత్రువులు స్త్రీల ద్వారా పిల్లలలో ఇస్లాం గురించి కల్పించిన అపోహల రద్దు అహ్మదీ స్త్రీల ద్వారనే రచించవలెను. ఇస్లాం సత్యమైన త్యాగధనులుగా తమ పిల్లలను తీర్చిదిద్దుటకు ప్రతి అహ్మది స్త్రీకి ధార్మిక, ప్రాపంచిక శిక్షణ అందించవలెను. తద్వారా వారు ఇస్లాం ఉజ్వల చిత్రమును ప్రపంచానికి చూపించగలరు."

కనుక ఇందుకు హుజూర్ (రజి) ఒక నిర్ణీత ప్రణాళిక రచించి సంఘ స్త్రీల ముందు ప్రవేశపెట్టిరి. ఈ సంఘపు ఉద్దేశములు, దీని కార్యాచరణ పద్ధతిని వారు వివరించిరి. అహ్మదియ్య మహిళల అభివృద్ధి, ప్రగతి కొరకు వారు 17 ముఖ్యమైన విషయములను సూచించిరి. పరస్పరం ప్రేమానురగాము, పరస్పరం సహాకారము, విద్య, కర్మలలో అభివృద్ధి, స్త్రీలలో ఆత్మ స్థైర్యం, ఉజ్వల ఆలోచన, విశాల మనస్సు, విద్యా మైదానములో ధార్మిక, ప్రాపంచిక పరంగా సాధ్యమైన రీతిలో ప్రయత్నించుట, ప్రసంగము, వ్యాసరచనలో పాల్గొనుట, జమాఅత్ పనులలో ఆసక్తి, ప్రవర్తనలు, ఆధ్యాత్మికత సవరణ, పిల్లల్లో అల్లాహ్, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, ఖలీఫాల అభిమానము కల్పించుట, ఖిలాఫత్ విధేయత పాఠాలు నేర్పుట, అన్నిటికంటే ముఖ్యమేమగనా నిజమైన సృష్టికర్త మన పుట్టుకలో పెట్టిన ఉద్దేశములను నెరవేర్చాలని మనము దుఆ చేయవలెను. చివరలో వారు (రజి) మహిళలనుద్దేశించి ఇట్లు సూచించిరి.

"మీరు ఈ అభిప్రాయాలతో ఏకీభవించినచో తర్వాత వీటి ప్రకారము సంఘములో ప్రవేశపెట్టి నిర్ణయించే సూత్రములను పాటించుటకు సిద్ధముగా వున్నచో దయచేసి ఈ కాగితముపై సంతకము చేయండి. తర్వాత ప్రతి ఒక్క సోదరితో విడి విడిగా ఈ సూత్రములపై అంగీకారము, ఒప్పందము సంతకము తీసుకోబడును."

హుజూర్ (రజి) ఈ పథకమును 15 సెప్టెంబర్ 1922వ తేదీన మహిళల ముందు ప్రవేశపెట్టిరి. అప్పుడు 15 మంది స్త్రీలు ఈ పిలుపుపై సంతకము చేసిరి. ఇందులో మొదటి పేరు హ్రజత్ ఉమ్ముల్ ముమినీన్ (రజి) (హ్రజత్ నుస్రత్ జహాం బేగం) గారిదుండెను. హుజూర్ (రజి) ఆదేశముతో 25 డిసెంబర్ 1922 తేదీన హ్రజత్ ఉమ్ముల్ ముమినీన్ (రజి) గృహములో 14 సభ్యురాళ్లు గుమికూడిరి. ఈ సందర్భమున ఈ సంఘ స్థాపన ఉద్దేశాల గురించి జుహ్ర్ నమాజ్ తర్వాత హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ప్రసంగిస్తు అ సంఘమునకు లజ్న ఇమాయిల్లాహ్ అని పేరు పెట్టిరి. లజ్న ఇమాయిల్లాహ్ మొదటి సమావేశము హ్రజత్ ఉమ్ముల్ ముమినీన్ (రజి) అధ్యక్షతన జరిగినది. ఈ సంఘమునకు ప్రథమ అధ్యక్షురాలు హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) సతీమణి హ్రజత్ సయ్యదహ్ మహ్మూదహ్ బేగం నియమించబడిరి. కార్యదర్శిగా హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) రెండవ సతీమణి హ్రజత్ సయ్యదహ్ అమతుల్ హై గారు నియమించబడిరి. సుదీర్ఘ కాలము వరకు సభ్యురాళ్ళు కొందరు పెరిగినారు తప్ప సభ్యురాళ్ల సంఖ్య ఇంతే కొనసాగెను. అప్పుడు నిబంధనలు చాలా కఠినంగా వుండెను. కొంత కాలము తర్వాత నిబంధనలు సులభతరం చేయబడెను. తద్వారా క్రమేణ సభ్యురాళ్ల సంఖ్య పెరిగెను. 1936వ సం॥లో అహ్మది స్త్రీలందరు ఈ ఉపశాఖ సభ్యత్వం తీసుకొనుటకు హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) అనివార్యము చేసిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పుడు ఈ సంఘము అంతర్జాతీయ స్థాయికి ఎదిగినది. (10వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz